RNI.No. APTEL/2014/57702    Estd.: 2000    www.voodayam.com  /voodayam  /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 46 ‖ గుంటూరు ‖ శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## వైసీపీ పాలనలో అంతా విధ్వంసం

- ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలి
- దుర్మార్గమైన పాలనను తరిమి కొట్టేందుకే ఈ పొత్తులు
- కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం
- వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారు
- జగన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదు
- చట్టసభల్లోనూ బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం
- న్యాయం జరిపిస్తాం.. తీర్మానం చేస్తాం
- చట్టబద్ధంగా కులగణన చేస్తాం.
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం.
- ఈ ముఖ్యమంత్రి ఓ తమాషా ఆట ఆడుతున్నాడు
- పి.గన్నవరంలో ప్రజాగళం సభ
- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- ప్రజల్లో ఇవాళ అభద్రతా భావం కనిపిస్తోందన్న చంద్రబాబు
- జగన్ జనాల మధ్య చిచ్చుపెట్టి చలి కాచుకుంటున్నాడని ఆగ్రహం



**అంబాజీపేట**

దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం - జనసేన - బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నా యని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం నాడు అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు. మంచి నీళు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కరం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు కోనసీమ జిల్లా పి.గన్నవరంలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.

## వాలంటీర్లపై తప్పుడు రాతలు రాశారు

- రామోజీ ఏనాడైనా నిష్పక్షపాతంగా వార్తలు రాశారా?
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి
- 'సుప్రీంకోర్టు డైరెక్షన్ ద్వారా రామోజీ బండారం బయటపడుతుంది
- రామోజీ రావు అక్రమ సొమ్ముతో అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారు
- రామోజీ అక్రమాలన్నీ సుప్రీం కోర్టు తీర్పుతో వెలుగులోకి వస్తాయి.
- చంద్రబాబును గద్దెనెక్కించేందుకు రామోజీ దిగజారిపోయారు
- వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వకుండా చంద్రబాబు తన మనిషి నిమ్మగడ్డ ద్వారా కేసులు వేయించారు



**తాడేపల్లి**

మార్గదర్శి పేరుతో ఈనాడు రామోజీ రావు ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. రామోజీ.. ఈనాడు పత్రిక ద్వారా రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారు. ప్రజలను మోసం చేస్తూ రామోజీ ?వ్యాపారాన్ని విస్తరించారని స్పష్టం చేశారు. కాగా, సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు డైరెక్షన్ ద్వారా

## ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాం



- ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశాం
- దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోంది
- ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోంది
- తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తోంది
- ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశాం : ప్రధాని మోదీ

## పీఓకే మాదే..

- ఒక్క అంగుళమూ కదలనివ్వం..
- పాకిస్తాన్‌కు చేతకాకపోతే మేము సిద్ధంగా ఉన్నాం
- 'పాకిస్తాన్ అసమర్థంగా ఉందని భావిస్తే.. ఉగ్రవాదాన్ని అంతం చేయటంలో సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉంది.
- భారత్‌లోకి ప్రవేశించి సరిహద్దులు దాటి తప్పించుకునే ఉగ్రవాదులను హతమార్చటంలో భారత్ వెనకడుగు వేయబోదు
- ఉగ్రవాదులు భారత దేశంలోని శాంతికి భంగం కలిగిస్తే.. మేము పాకిస్తాన్‌లోకి ప్రవేశించి మరీ ఉగ్రమూకలను మట్టుపెడతాం.




## మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్

- జాబు కావాలంటే జగన్ కావాలనే ఘరానా మోసానికి తెరలేపారన్న షర్మిల
- ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎద్దేవా
- గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్న



**విజయవాడ**

ఏపీ సీఎం జగన్ పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు గతంలో మోసం చేశారని... ఇప్పుడు జాబు రావా లంటే జగన్ కావాలని జగన్ రెడ్డి ఘరానా మోసానికి తెర లేపారని దుయ్యబట్టారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 23 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని గద్దెనెక్కిన వీరు ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, జంబో డీఎస్సీ, ఏపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు




## మీరు నా బద్ధ శత్రువుతో వెళ్తూ.. నన్ను కూడా రమ్మంటే ఎలా?

- పవన్ కళ్యాణ్ పై ముద్రగడ విమర్శలు
- పవన్ కళ్యాణ్ కు తానెందుకు సపోర్ట్ చేయాలన్న ముద్రగడ
- కాపు యువత జీవితాలతో ఆడుకోవద్దని పవన్ కు సూచన
- జగన్ మరోసారి సీఎం కావడం ఖాయమని వ్యాఖ్య

## మళ్లీ జగన్ గెలిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

- మీరంతా కష్టపడితేనే అధికారంలోకి వస్తాం
- ప్రతి ఒక్కరు కష్టపడితే మళ్లీ మన గౌరవం నిలిబెట్టుకుంటాం
- చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న వాటిని పక్కన పెట్టి పనిచేయాలని పిలుపు
- "మనపై వచ్చే వ్యతిరేక వార్తలు, ప్రచారాలును తిప్పికొట్టాలి
- ఈ రోజున మీడియా కన్నా.. సోషల్ మీడియా పవర్ ఫుల్‌గా ఉంది.
- పార్టీ శ్రేణులతో బొత్స సత్యనారాయణ
- విజయనగరంలో వైసీపీ సర్వసభ్య సమావేశం
- అందరూ కష్టపడితేనే మన గౌరవాన్ని నిలబెట్టుకుంటామన్న బొత్స
- జగన్ మళ్లీ సీఎం కావడం 100 శాతం నిజమని ధీమా



**విజయనగరం జిల్లా:**

బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి జగన్ నాయకత్వం అవసరమని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మళ్లీ జగన్ గెలిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. జగన్ ను గెలిపించేందుకు చిన్నచిన్న మనస్పర్థలు పక్కన పెట్టి పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కష్టపడితేనే మన గౌరవాన్ని మళ్లీ నిలబెట్టుకుంటామని చెప్పారు. విజయనగరం లో ఈరోజు వైసీపీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బొత్స మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం జగన్ నాయకత్వం అవసరమని, ఆయన గెలిస్తేనే న్యాయం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరంలో వైస్సార్సీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కష్టపడితే మళ్లీ మన గౌరవం నిలిబెట్టుకుంటామని గుర్తుంచుకోవాలన్నారు.

# సంపాదకీయం

## మోడీ పాలనంతా ప్రజావ్యతిరేకమే!

రెండు నెలల్లో 10 సంవత్సరాల మోడీ పాలన పూర్తి అవుతుంది. ఈ పది సంవత్సరాల ఆయన పాలనను గమనిస్తే అన్ని రంగాల్లోనూ విఫలత వెల్లడవుతుంది. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. ఫలితంగా గ్రామీణ, పట్టణ పేదలు, కార్మికులు ఉపాధికి దూరమవుతున్నారు. ఉపాధి లేమి తో నిరుద్యోగం పెరుగుతూ ఉంది. పేదరికం, నిరుద్యోగం పెరుగుతుండగా ఇంకొక వైపు సంపద కేంద్రీకరణ పెరుగుతున్నది. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల దేశం అప్పుల్లో కూరుకుపోతూ ఉంది. భారత దేశంలో పని చేసే జనాభాలో 50% పైగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇంత ప్రాధాన్యత గల వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వ సంక్షోభంలోకి నెడుతూనే ఉంది. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నారు. పంటలకు న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించడానికి వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం, పంటలకు న్యాయమైన ధరలు లభించకపోవడం వల్ల వ్యవసాయం ద్వారా నామమాత్రపు ఆదాయమే లభిస్తున్నది. జాతీయ గణాంకాల శాఖ 2021 సెప్టెంబర్ 10న ప్రకటించిన నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం చిన్న రైతులకు వ్యవసాయం ద్వారా రోజు వారీ సగటు ఆదాయం 27 రూపాయలు. నెలకు రూ. 816 కాగా, సంవత్సరానికి 3,898 రూపాయలు మాత్రమే. వ్యవసాయ ఆదాయంతో పాటు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం కలుపుకుంటే కుటుంబ ఆదాయం కొంత పెరుగుతుంది. పంటలకు న్యాయమైన ధరలు లభించక రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. 2012- 13లో వ్యవసాయ కుటుంబాల సగటు అప్పు రూ. 47వేలు కాగా, నేడు రూ. 80 వేలకు పైగా ఉంది. మోడీ పాలనలో అప్పుల పాలైన లక్షా 25 వేల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2020లో మూడు వ్యవసాయ చట్టాలు చేసి మద్దతు ధరల ప్రకటన నుండి, పంటల కొనుగోళ్ళ నుండి తప్పుకోనున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించింది. తమ పంటలు ఇష్టమైన ధరకు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చునే మాయ మాటలతో రైతులను బడావ్యాపారుల కబంద హస్తాల్లో పెట్ట చూసింది. రైతులు ప్రమాదకర చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో ఆ చట్టాలను రద్దు చేసినా దొడ్డిదారిన అమలు జరుపుతూనే ఉంది. ఎరువులు, విత్తనాల ధరల పెరుగుదల అరికట్టలేకపోయింది. రైతులకు ఇచ్చే సబ్సిడీలను తగ్గించుకుంటూ వస్తున్నది. వ్యవసాయాన్ని దండగ అన్నఅభిప్రాయం రైతాంగంలో కలుగజేసి, వారి భూము లు కాంట్రాక్టు వ్యవసాయానికి, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు అమలు జరుపుతున్నది. ప్రభుత్వ విధానాల ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం. అధికార మార్పిడి దగ్గర నుండి నేటి మోడీ పాలన వరకు దేశ ప్రయోజనాలకు అనుగుణమైన పారిశ్రామిక విధానం అమలు జరగలేదు. సామ్రాజ్యవాదులు, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా పారిశ్రామిక విధానం అమలు జరుగుతున్నది. మోడీ పాలనలో పారిశ్రామిక విధానం బడా పెట్టుబడిదారుల చుట్టూ తిరుగుతున్నది. వలస పాలనలోను, అధికార మార్పిడి తర్వాత సామ్రాజ్యవాదులకు, విదేశీ పెట్టుబడిదారులకు, దళారీలుగా వ్యవహరించిన టాటా, బిర్లాల చుట్టూ పారిశ్రామిక విధానం చాలా కాలం కొనసాగితే, నేడు ప్రధాని మోడీకి ప్రియమైన అదానీ, అంబానీల చుట్టూ తిరుగుతున్నది. తన ఇష్టులైన వారికి ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ కట్టబెడుతున్నారు. పెట్టుబడిదారులకు అనేక రాయితీలు ఇస్తున్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు బ్యాంకులకు బడా పెట్టుబడిదారులు బాకీ పడిన రూ. 10 లక్షల కోట్ల మొండి బకాయిలను రద్దు చేసింది. దేశంలోని అత్యంత విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను చవకగా అమ్మడం ద్వారా కార్పొరేట్ల దోపిడీకి దేశాన్ని నిలయంగా మార్చారు. 2015- 2022 మధ్య కాలంలో రూ. 6.50 లక్షల కోట్ల ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను ఆశ్రితులకు ప్రధాని మోడీ కట్టబెట్టారు. గత పది సంవత్సరాల్లో లాభాల్లో ఉన్న 64 కేంద్ర ప్రభుత్వ సంస్థలను మూసి వేసి వాటిని అమ్మ చూస్తున్నది. వ్యవసాయ రంగానికి తోడ్పాటుగా ఉన్న ఎరువుల రంగంలోని 8 ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణకు రంగం సిద్ధం చేసింది.

సంపద పన్నును రద్దు చేసింది. కార్పొరేట్ పన్నును 30 నుంచి 22% తగ్గించింది. ఫలితంగా దేశానికి రూ. లక్షా 84 వేల కోట్ల నష్టం జరిగింది. 2021లో ప్రభుత్వ రంగ సంస్థలు జరిపిన సర్వే వివరాల ప్రకారం దేశంలోని 255 ప్రభుత్వ రంగ కంపెనీల్లో 177 కంపెనీలు నికర లాభాన్ని గడించటం గమనిస్తే, ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాల్లో ఉన్నాయని, వాటిని అమ్మివేస్తామని మోడీ ప్రభుత్వం చెప్పేది ఎంత బూటకమో తెలుస్తున్నది. భారత దేశంలో విదేశీ పెట్టుబడులు 2020 నాటికి 13% పెరిగి 57 మిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకున్నాయి. మోడీ పాలనలో పారిశ్రామిక విధానం దేశ, విదేశీ బడా పెట్టుబడిదారుల దోపడీ ప్రయోజనాలకే ఉపయోగంగా మారింది.

ఉపాధి, నిరుద్యోగం యువతను తీవ్రంగా వెంటాడుతున్నది. యువతలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఎన్‌డిఎ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ 2014 ఎన్నికల ప్రచారం ప్రకటించారు. దీనికి నిరుద్యోగ యువత ప్రభావితమై ఎన్‌డిఎకు అనుకూలంగా మారారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడానిక యువత ఓట్లు బాగా దోహదపడ్డాయి. అధికారాన్ని చేపట్టిన మోడీ ప్రభుత్వ ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలమైంది. మోడీ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగింది. దేశంలో 15 సంవత్సరాలు అంత కంటే ఎక్కువ వయసు గల గ్రాడ్యుయేట్లలో 13.4% మంది నిరుద్యోగంలో మగ్గుతున్నారని కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీరియాడిక్ లేబర్ సర్వే జూన్ 2022లో వెల్లడించింది. కార్పొరేట్ దిగ్గజాల్లో ఒకరైన అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన సర్వే మేరకు 25 సంవత్సరాల గ్రాడ్యుయేట్లలో 42.3% నిరుద్యోగులుగా, ఉన్నత మాధ్యమిక విద్య పూర్తి చేసిన వారిలో 21.4% నిరుద్యోగులుగా ఉన్నారని పేర్కొన్నది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 నాటికి 10.05% నిరుద్యోగ రేటు పెరిగింది. 2021 ప్రారంభం నుంచి నేటి వరకు 2.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. కనీసం భారతదేశం 2 కోట్ల ఉద్యోగాలు అవసరం కాగా, అందులో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 2012లో నిరుద్యోగం 2.1% ఉండగా, అది 2018లో నేషనల్ సర్వే సంస్థ ప్రకారం 6.1% పెరిగింది. మోడీ 2014లో అధికారంలోకి వచ్చేనాటికి దేశంలో 22.4% మందికి ఉపాధి లేదు. మోడీ పాలన 9 సంవత్సరాల్లో సగటు 24.74% కి పెరిగింది. అధికార మార్పిడి జరిగినప్పుడు వలస పాలకుల కార్మిక చట్టాలే అమలులో ఉన్నాయి. భారత్‌లో కొత్త లేబర్ కోడ్‌లు తయారు చేయటానికి 2013 యుపిఎ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. తన సిఫార్సులను కమిటీ ఆగస్టు 2018 మోడీ ప్రభుత్వానికి అందిందించింది. బిజెపి మొదటి నుంచి కార్మిక వ్యతిరేకత కలిగి ఉంది. మోడీ నాయకత్వాన 2014లో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మిక చట్టాల సవరణకు పూనుకున్నది. 2015లో జరిగిన 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ లో మోడీ మాట్లాడుతూ అనవసరమైన కార్మిక చట్టాలు తొలగించబడుతున్నాయని అన్నారు. అదే సమయంలో కార్మిక మంత్రిత్వ శాఖ ప్రస్తుతం ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నాడు. జులై 2015లో కార్మిక చట్టాలలో సవరణలు జరుగుతాయని నొక్కి మరీ మోడీ అన్నారు.

కార్మిక సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మిక వర్గం తీవ్ర వ్యతిరేకత వల్ల మోడీ ప్రభుత్వం వెంటనే కార్మిక చట్టాలను సవరించకుండా, సవరణ గురించి ప్రచారం చేస్తూ 2022లో 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ జిఒ విడుదల చేసి 2023లో పార్లమెంట్ ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. కార్మిక వర్గాలు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా మోడీ ప్రభుత్వం హరిస్తూ, పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడింది. వారికి విశేష అధికారాలు కల్పించింది. 300 కంటే ఎక్కువ కార్మికులు ఉన్న సంస్థల్లో మాత్రమే ఉద్యోగులను తొలగించడానికి, లే ఆఫ్ లేదా రిట్రెంచ్ చేయటానికి ప్రభుత్వ ముందస్తు అనుమతి కావాలి. అంతకు తక్కువ ఉన్న సంస్థల్లో ముందస్తు అనుమతి తీసుకోకుండా పరిశ్రమ అధిపతులకు నిర్ణయం తీసుకునే అధికారం కల్పించబడింది. సమ్మె నోటీసు ఇవ్వడానికి గడువును 18 నుండి 60 రోజులకు పొడిగించింది. పని గంటలను 8 నుండి 12 గంటలకు మార్చింది. ట్రిబ్యునల్స్‌లో వివాదాలు నడుస్తున్న సమయంలో సమ్మెలకు వెళ్ళడం నిషేధించింది.

ఇవన్నీ కార్మికుల హక్కులను కాలరాచేవే. కార్మికులను తొలగించడానికి, లే ఆఫ్‌లు ప్రకటించడానికి యజమానులకు హక్కులు కల్పించబడ్డాయి.

# మా ఆశా జ్యోతి పూలే

స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మా అయితే, స్వతంత్ర భారతానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే. సామాజికోద్యమాలకు ఆద్యుడై స్వేచ్ఛా, సమానత్వ, ఐక్యమత్య సమాజం కోసం అనునిత్యం శ్రమించారు. సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. స్త్రీలు విద్యావంతులు కావాలని ముందుగా తన భార్య సావిత్రీబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అంతేగాక అన్ని కులాల వారు చదువుకునేలా పాఠశాలలను స్థాపించి, విద్యాభివృద్ధికి కృషి చేశారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావ్ గోవింద్ రావు పూలే అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతియై, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. వారి తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనా కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. సంవత్సరం వయస్సులోపే తల్లిని కోల్పోయిన పూలే, ఏడేళ్ల వయస్సులో ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి, తరువాత చదువు మానేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. పుస్తక పఠనం పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్న పూలేను చూసి ఇంటి ప్రక్కనే ఉన్న ఒక ఉపాధ్యాయుడు, ఒక పెద్ద మనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జ్యోతిరావ్‌కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది. సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని, కావున స్త్రీలు విద్యావంతులు కావాలని ముందు తన భార్య సావిత్రీబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అంతే గాక అన్ని కులాలవారు చదువుకునేలా పాఠశాలలను స్థాపించి, విద్యాభివృద్ధికి కృషి చేశారు. ఆనాటి సమాజంలో జరిగే బాల్య వివాహాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. దేశంలోనే మొట్టమొదటిగా 'బాలహత్య ప్రతిబంధక్ గృహ కేంద్రాన్ని స్థాపించి, వితంతు గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి అని కుల వివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపై పోరాటం మొదలు పెట్టి సత్యాన్ని నిగ్గుతేల్చిన సత్యాన్వేషకుడు. కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వకపోవడానికి ఆయన అభ్యంతరం తెలిపి వేదాలకు కొత్త భాష్యం చెప్పిన భాష్యకుడు. సామాజికోద్యమాలకు ఆద్యుడై స్వేచ్ఛా, సమానత్వ, ఐక్యమత్య సమాజం కై అనునిత్యం శ్రమించాడు. స్త్రీ,పురుష లింగ వివక్ష, కుల బానిసత్వంపై అలుపెరుగని పోరాటం చేశాడు. సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి గులాంగిరి, పూణే సత్య శోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకా థాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కన రచనలు చేశారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా ఆ దేశాధ్యక్షుడయ్యాక భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి గౌరవ కానుకగా సమర్పించిన 'గులాంగిరి' మహాత్మ పూలే రచించిన మహత్తర గ్రంథం. వితంతు మహిళా, అనాధ శిశువులకై 'సేవాసదనం' స్థాపించారు. బహుజనుల్ని బానిసలు చేసిన దాస్య భావాల బోధకులను ఎదిరించి, వర్ణవ్యవస్థపై తిరుగులేని బావుటా ఎగరేసిన తిరుగుబాటుదారుడు. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు పూలే. రైతుల, కార్మికుల సమస్యలు బాధలు వివరించేందుకు 'దీనబంధు' వారపత్రికను స్థాపించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. సమసమాజ స్థాపనకై అనునిత్యం శ్రమించిన జ్యోతిబాపూలే 1890 నవంబరు 28న కన్నుమూశారు. బహుజనుల స్వతంత్రంకై సమరం సలిపిన ఆ మహనీయుడి జన్మదినాన స్మరించుకుందాం.

# సైనిక్ స్కూళ్ల కాషాయీకరణ

రక్షణ రంగంలో చేరుతున్న వారిలో చాలావరకు సైనిక పాఠశాలల నుండి వస్తున్నారని గమనించిన బిజెపి వాటిపై దృష్టి సారించింది. విద్యను గరవుతూనే క్రమశిక్షణతో కూడిన మెరికల్లాంటి యువతను దేశానికి అందించేందుకు స్థాపించబడినవే సైనిక పాఠశాలలు. వీటిని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలో సైనిక స్కూల్స్ సొసైటీ ద్వారా నిర్వహిస్తారు. ఇక్కడ విద్యార్థులు కులమతాలకు అతీతంగా, జాతి ప్రాంతాలతో నిమిత్తం లేకుండా అకుంఠిత దేశభక్తితో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇక్కడ ఎటువంటి విద్వేషాలకు, వైషమ్యాలకు తావుండదు. అటువంటి సైనిక పాఠశాలలను నూతన విద్యా విధానం పేరుతో బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ, కాషాయీకరణ చేయడానికి పూనుకుంది.

2022 వరకు 30 సైనిక పాఠశాలల్లో ఆరవ తరగతిలో 3000 మంది ప్రవేశం పొందేవారు. ప్రభుత్వ ఆధీనంలో వున్న ఈ విద్యా సంస్థలను 2022 నుండి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) కిందకు మార్చింది. ప్రతీ సంవత్సరం 5000 మంది విద్యార్థులు చేరేలా దేశవ్యాప్తంగా 100 పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. 'కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది. సైనిక పాఠశాలలను నడుపుకో'మంటూ ప్రైవేట్ వారికి తలుపులు బార్లా తెరిచింది. ఎన్ఆర్‌సి, సిఎఎ లో చేసిన విధంగానే ఇక్కడ కూడా హిందూ స్వచ్ఛంద సంస్థలకు తప్పితే క్రిస్టియన్, ముస్లిం సంస్థలకు అనుమతులు ఇవ్వబోమని చెప్పడం లౌకికతత్వానికి విరుద్ధం. సైనిక పాఠశాలలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తూ మతం రంగు పులమడం కాషాయ పైత్యానికి పరాకాష్ట.

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ పబ్లిక్ స్కూల్, మహారాష్ట్ర లోని విఠల్‌రావ్ విఖే పాటిల్ స్కూల్, రాజస్థాన్ లోని భారతీయ పబ్లిక్, సాంగ్లీ లోని ఎస్.కె ఇంటర్నేషనల్ స్కూల్, మధ్యప్రదేశ్ లోని సైనా ఇంటర్నేషనల్ స్కూల్ వంటివన్నీ కొత్తగా సైనిక్ స్కూళ్ల ఏర్పాటుకు అనుమతులు పొందిన పాఠశాలలు. ఇవన్నీ బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ వ్యక్తులు నడుపుతున్నవే. గత విద్యా సంవత్సరం అనుమతులు పొందిన 40 పాఠశాలల్లో 62 శాతం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి నాయకులు, వారి మిత్రులు వున్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ఆప్తమిత్రుడు అదానీకి చెందిన అదానీ వరల్డ్ స్కూల్ కూడా ఇందులో చోటు దక్కించుకుంది. నెల్లూరు లోని కృష్ణపట్నం పోర్టును అప్పనంగా ఇవ్వడంతో పాటు తన స్కూల్‌ని సైనిక్ స్కూల్‌గా మార్చడానికి అనుమతించిందంటే ఎంత ప్రేమ లేకపోతే అలా చేస్తుంది? మన రాష్ట్రంలో దీనితో పాటు కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో ఉన్న పూజా ఇంటర్నేషనల్ స్కూల్‌కు అనుమతి లభించింది. 2022 జూన్‌లో దీనిని చిన్నజీయర్ స్వామి ప్రారంభించారు. సంవత్సరం తరువాత దాని నిర్వాహకుడు రాజారెడ్డి అదే స్కూల్‌లో అనుమానస్పదంగా మృతి చెందాడు. బాబ్రీ మసీదును కూల్చి రామమందిరం నిర్మించడానికి జరిగిన సుదీర్ఘ ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన రితంబర ఏకంగా రెండు పాఠశాలలకు అనుమతులు పొందారు. ఇటువంటి వారు విద్యాసంస్థలను, అందులోనూ సైనిక పాఠశాలలను నడపడం వలన విద్యార్థుల్లో మత సామరస్యానికి బదులు మత విద్వేషం, జాతి ఐక్యతకు బదులు జాత్యహంకారం నింపబడుతుంది. ఇది దేశ రక్షణను అభద్రతా భావంలోకి నెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

హిందూ అతివాద నేత బి.ఎస్ మూంజ్ 1937లో నాసిక్‌లో స్థాపించిన భోంస్లా మిలటరీ స్కూలే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఇది ప్రస్తుతం సెంట్రల్ హిందూ మిలటరీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్నది. 2006 నాందేడ్, 2008 మాలెగావ్‌లో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న వారు భోంస్లా మిలటరీ స్కూల్‌లో శిక్షణ పొందినవారేనని మహారాష్ట్ర ఉగ్రవాద నిరోధక శాఖ ఆరోపించింది. భవిష్యత్తులో ఈ సైనిక పాఠశాలలు దేశభక్తి కలిగిన యువతరానికి బదులు మతోన్మాదంతో బుసలు కొట్టే వారిని దేశానికి అందిస్తాయి. వీరిని హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న వారిపైకి రెచ్చగొడతాయి. అందుకే రక్షణ రంగాన్ని కూడా రెగ్యులర్‌గా కాకుండా కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేస్తూ నాలుగు సంవత్సరాలకే పరిమితం చేస్తున్నది. బిజెపి దేశంలో విధ్వంసానికి పూనుకొంటున్నది. మనుస్మృతిని అమలు చేసేందుకుగాను నియంతృత్వ పోకడలు పోతున్నది. మొదట విద్య ద్వారా హిందూత్వ భావజాలాన్ని చిన్నారుల మెదళ్లలోకి ఎక్కించాలని చూస్తున్నది. మతాలకు అతీతంగా లౌకిక రాజ్యాన్ని స్థాపించడానికిగాను.. మనందరం ఈ కాషాయీకరణను ముక్త కంఠంతో ఎదిరిద్దాం.

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ

అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 12న నిర్వహించబడుతుంది. యూరీ గగారిన్ అంతరిక్షంలోకి వెళ్ళిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుప బడుతుంది. అంతరిక్షంలోకి ప్రవేశించిన మొట్టమొదటి మానవుడిగా యూరీ గగారిన్ చరిత్రలో నిలిచిపోయారు. 1961 ఏప్రిల్ 12న వొస్టోక్ 1 విమానంలో అంతరిక్షయానం చేశారు. ఏప్రిల్ 12న గగారిన్ 108 నిమిషాల పాటు అంతరిక్ష నౌకలో భూమి చుట్టూ పరిభ్రమించిన ఈ రోజునే.. అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అంతరిక్షయానం 50వ వార్షికోత్సవానికి కొన్ని రోజుల ముందు 2011, ఏప్రిల్ 1న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 65వ సెషన్‌లో ఈ దినోత్సవం జరుపుకోవాలని తీర్మాణం జరిగింది. 1957, అక్టోబరు 4న స్పుట్నిక్ 1అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10న చంద్రునితో సహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. "విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా" అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హెూమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (%×చీజుూూూ=%) ను ఏర్పరచాడు. కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ (%ఱజు=ూూ%) నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్ (%ూూ౦%). ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన "ఆర్యభట్ట" పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు.

ఇన్‌శాట్ - %×చీూూు% లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ



(%×అఐఖుఅ చీఫ్‌ఆశీఖుశ్రీ ాఫ్‌వశ్రీశ్రీఉవ ాఎర్‌వఎ%) అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి... 1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం". దీనినే "షార్" అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. వివీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం - అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం - ఇది ప్రపంచ రికార్డుబీ2017 - జీఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రదాత మోక్షగుండం

నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో... వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా... ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861ం ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేశారు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించాడు. విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెనహళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్బల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది. 1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగుళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది. దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు. ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. 1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయ ర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది. ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి. 1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్గా నియమితుడయ్యాడు. 1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య... 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశ మంతా ఎన్నో విద్యా సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది.

భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు.

ఇందులో అతను సాధించిన పతకాలు, బిరుదులు, అతను వాడిన కళ్ళద్దాలు, కప్పులు, వెబ్ స్టర్ డిక్షనరీ, అతను విజిటింగు కార్డును ముద్రించే పరికరం లాంటి వస్తువులు ప్రదర్శనకు ఉంచారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం....

హైదరాబాద్,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని బిసి సంఘ నాయకులు ఆయనను స్మరించుకున్నారు. పూలే 198వ జయంతి (ఏప్రిల్ 11న) సందర్భంగా ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దేశంలో మొట్టమొదటి మహాత్మా బిరుదాంకితుడు సంఘ సంస్కర్త, సామాన్యుడిగా మొదలై.. సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.




సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడు సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలేకు నల్లగొండ జిల్లా బిసి సంఘ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తరాల పరమేష్ యాదవ్, గుండెబోయిన జానయ్య యాదవ్ మరియు నల్లగొండ పట్టణంలోని బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు. మాజీ మంత్రి పువ్వాడ.



ఖమ్మం ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):ముస్లిం సోదర, సోదరీమణులందరికి మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లిలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు.

నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



సత్తుపల్లి ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)::సత్తుపల్లి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరులోని ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొని, ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పవిత్ర రంజాన్ మాసం చివరిరోజు 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదినం సందర్భంగా కల్లూరులోని ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొని ముస్లింలకు సండ్ర వెంకటవీరయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

నెలరోజులపాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు నియోజకవర్గ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని ఆయన పేర్కొన్నారు.

# పింగళి ప్రభుత్వ కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతి!

– ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి




హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : పింగిలి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూలే చేసిన సేవలను కొనియాడారు స్త్రీ విద్య కోసం బాలికల పాఠశాలలో స్థాపించి కుల వ్యవస్థను నిరసిస్తూ సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి సమాజంలోని అట్టడుగు బడుగు బలహీనవర్గాలలో చైతన్యాన్ని నింపారని తెలిపారు .పూలే పోరాటాల ఫలితంగానే నేడు బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు అందుతున్నాయని నేటితరం పూలే ఆశయాలను కొనసాగించాలని కోరారు. 19వ శతాబ్దంలో ఒక ప్రముఖ వ్యక్తి ,భారతీయ సంఘ సంస్కర్త, కార్యకర్త, రచయిత విద్య మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషికి గుర్తుండిపోయాడనిసూచించారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి రామకృష్ణారెడ్డిమాట్లాడుతూ పూలే సామాజిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# సామాజిక సంస్కర్తల దార్శనికుడు పూలే

## దళిత రత్న అయిత మల్లేష్

రాయపర్తి ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): సామాజిక సమానత్వం సామరస్యత కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని దళిత రత్న ఐత మల్లేష్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం అంబేడ్కర్ ,బాబు జగ్జీవన్ రామ్,మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రి భాయి పూలే .నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ ఫూలే 197వ జయంతిని పురస్కరించుకుని దళిత రత్న అయిత మల్లేష్ ,దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గబ్బేట బాబు,మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య ,తీన్మార్ మల్లన్న టీమ్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి గాడిపల్లి యాకన్న కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా దళిత రత్న అయిత మల్లేష్ మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం కృషి చేసిన జ్యోతీరావు ఫూలే సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి, అలాగే స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించడానికి ఆయన విశేషంగా కృషి చేశారు.ప్రపంచాన్ని మార్చగల సాధనం విద్య ఒక్కటే అని, సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి ప్రజలు జ్ఞానవంతులు కావాలని ప్రగాఢంగా నమ్మాడు. మొదటగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గానూ బాల, బాలికలకు పాఠశాలలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో అక్షర చైతన్యం నింపడానికి చేస్తున్న కృషిని గౌరవిస్తూ 1888లో ముంబాయికి



చెందిన సామాజిక సంస్కర్త రావ్ బహదూర్ విఠల్ రావు కృష్ణాజీ వాండేకార్, కొంతమంది ప్రజలు కలసి 'మహాత్మా' అను బిరుదును జ్యోతీబా పూలేకి ప్రదానం చేశారు. 19వ శతాబ్దంలో జ్యోతిబా పూలే ప్రారంభించిన "అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం" అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు. ఆశాజనకమైన సమసమాజ నిర్మాణం జరగాలంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించాలి అని పూలే విశ్వసించాడు.

బానిసత్వాన్ని, కుల వివక్షతను నిశితంగా విమర్శిస్తూ పూలే రాసిన 'గులాంగిరి', సేద్యగాడిపై ఛర్నాకోలా వంటి రచనల అధ్యయనం బడుగు, బలహీన వర్గాల సమాజాన్ని చైతన్యపరచి వారి ఆలోచనా విధానాన్ని ఈనాటికీ ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. విశాల మానవ ధర్మానికి సంబంధించిన అవగాహనను ఆనాటి సమాజంలో కలిగించడానికి 'సత్య శోధక్ సమాజం' అనే సంస్థను ఏర్పాటు చేసి "మనమంతా దేవుని సంతానం, దేవుని దృష్టిలో మనందరం సమానం. ఈ భేద భావాలు మనం సృష్టించుకొన్నవే" అని పేర్కొంటూ నిర్బంధ విద్య, స్వదేశీ భావన, నిరాడంబరతని అలవర్చేందుకు సత్యశోధక సమాజం ఎంతో అవసరమని... ఇవే ఈ సంస్థ లక్ష్యాలు అని పూలే ప్రకటించాడు. ధనుంజయ్ కీర్ రచించిన పూలే జీవితచరిత్రలో సామాజిక విప్లవాల పితామహుడిగా' మహాత్మా జ్యోతీరావ్ ఫూలేను అభివర్ణించాడు.

ఫూలే ప్రజాస్వామిక వ్యవస్థను అభిలషించాడు. మూఢవిశ్వాసాలను వ్యతిరేకించాడు. వైదిక హిందూ ఆధిక్యతావాదాన్ని విమర్శించాడు. పూలేయిజం లోని ప్రాథమిక అంశం మానవతావాదం. ఫూలే ప్రపంచ పౌరహక్కుల, మానవ హక్కుల ఉద్యమ నిర్మాతల్లో, సిద్ధాంతకర్తల్లో ఒకరు. తన జీవితాన్నే ప్రజాసేవకై అర్పించిన యోధుడు మహాత్మా జ్యోతీబా పూలే సామాజిక సమానత్వం, సమరసత కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతీబా పూలే ఆలోచనలను ఆచరిస్తూ, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి దళిత రత్న అయిత మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడిపెల్లి సారయ్య, ఐత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం కలెక్టరేట్లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు.



అనంతపురం, ఏప్రిల్ 11 : ( వుదయం ప్రతినిధి ) కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) గారు....

# దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ ... ఎమ్మెల్యే అనంత.

### ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఏప్రిల్ 11: ( వుదయం ప్రతినిధి ) క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింత**నల కలయిక రంజాన్ పర్వదినం అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం 'ఈద్ ఉల్ ఫితర్' ముగిసిన శుభవేళ గురువారం నగరంలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయనతో పాటు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మేయర్ మహమ్మద్ వసీం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకుని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అల్లా దీవెనలతో సమస్త మానవాళికి సకల శుభాలు కలగాలన్నారు. పవిత్ర ఖురాన్ బోధనలు యుగ యుగాలుగా మానవాళిని ప్రభావితం చేస్తున్నాయని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మారుతాడన్నారు. రంజాన్ మాసం అంతా ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడిరదని చెప్పారు. ఐకమత్యంతో మెలగడం, క్రమశిక్షణ కలిగి ఉండడం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమన్నారు.కార్యక్రమంలో



అనంతపురం వైసిపి పార్లమెంటు అభ్యర్థి శంకర్ నారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కో ఆప్షన్ సభ్యుడు శంశుద్దిన్, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, నాయకులు ఖాదర్, జావిద్, పలువురు మైనార్టీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళి

## ఎంపీ నామా నాగేశ్వరరావు

ఖమ్మం ఏప్రిల్ 11 ( వుదయం ప్రతినిధి ):మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ నందు గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ తాతా మధు , ఎంపీ నామా నాగేశ్వర రావు , మేయర్ పునుకొల్లు నీరజ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని వారు ప్రసంసించారు. చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు అని చెప్పుకొచ్చారు.

మహాత్మా జ్యోతిరావు పూలే మార్గంలోనే



తాము పయనిస్తున్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఆర్ జె పి కృష్ణ. తాళ్లూరి జీవన్ కుమార్, దేవబక్తుని కిషోర్ బాబు, మోరంపూడి ప్రసాద్, కృష్ణ ప్రసాద్ , సరిపూడి గోపి, పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు తాజుద్దీన్ , ఫిరోజ్ కార్పొరేటర్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా రంజాన్ పండుగ వేడుక



లింగాల ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): లింగాల మండల కేంద్రంలోని రంజాన్ పండగ సందర్భంగా గురువారం ఈద్గా దగ్గర ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి అనంతరం పండగ సందర్భంగా ఆలింగణం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుసుకోవడం జరిగింది. ఈ ప్రత్యేక ప్రార్థనలు లింగాల ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం యువకులకు పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈగ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన నాయిని.!



హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా హన్మకొండ ములుగు రోడ్డులో పూలే విగ్రహానికి గౌరవ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నివాళులుఆర్పించారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని, వారి ఆదర్శాలు, ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు. సమసమాజ స్థాపనకు కృషిచేసిన గొప్ప మహనీయుడని అని తెలిపారు. అట్టడుగు ప్రజలను అంటరాని వారిని విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడి

### 12 మందిపై కేసులు నమోదు పలు డాక్యుమెంట్లు స్వాధీనం

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తూ, సామాన్యులను ఇబ్బంది పెడుతున్న వ్యాపారులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ.కిరణ్ ఖరే ఆదేశాలతో బుధవారం రాత్రి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్ లో ఏకకాలంలో పలు అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఇల్లు, కార్యాలయాలపై భూపాలపల్లి, కాటారం డిఎస్పీల ఆధ్వర్యంలో 12 బృందాలతో పోలీసులు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో 193 ప్రామిసరీ నోట్లు, 93 ఏటీఎం కార్డులు, 61 ఖాళీ చెక్కులు, 28 బ్యాంకు పాసు బుక్కులు, 109 బ్యాంకు చెక్కులు, 13 బాండ్ పేపర్లు, 11 పట్టా పాస్ బుక్కులు, రూ. 3,71 240 స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పేద ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసే అక్రమ వ్యాపరుల పై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదుతో పాటు తగిన చర్యలు



చేపడతామని హెచ్చరించారు. అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఎస్పీ పేర్కొన్నారు. అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీ ద్వారా, అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. బాధితులు వడ్డీ వ్యాపారుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. అలాగే ప్రజలు అనుమతులు లేని వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులను నమ్మవద్దని కోరారు. ఈ దాడుల్లో భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవ్పూర్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, నాగార్జున రావు, రాజేశ్వర్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవీందర్, భూపాలపల్లి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి!

## పూలే సిద్ధాంతం నేటికి ఎంతో అవసరం.!
## – పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు చీర భరత్ కుమార్





వరంగల్, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : మహాత్మ జ్యోతిబాపూలే 197 వ జయంతిని పురస్కరించుకొని ఉరుసు దర్గా ఆటో స్టాండ్ వద్ద పూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ కమిటీ నాయకులు ఆడెపు నగేష్ నేత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు చీర భరత్ కుమార్ హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి పూలే జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
పూలే సిద్ధాంతం నేటి కి ఎంతో అవసరం అని
పూలే సిద్ధాంతంతోనే బహుజన రాజ్యం జరుగుతుందని అన్నారు.
మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన ఎన్నో హక్కులను నేటి పాలకులు మెజార్టీ ప్రజలకు దక్కకుండా చేస్తున్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, పట్టణీకరణకు పాలకుల దోపిడి తోడై ప్రజల మధ్య మరింత అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి తరుణంలో అనగారిన వర్గాలు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, పని విధానం ఆయుధంగా చేసుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉంది. అధర్మానికి మారుపేరైన మనుధర్మ శాస్త్రంతో దేశ మూలవాసులను విద్యకు, ఆస్తికి, అధికారానికి, ఆత్మగౌరవానికి దూరం చేసిన చరిత్రను 180 ఏండ్ల క్రితమే అధ్యయనం చేసి బహుజనుల ఐక్యత కోసం రక్త సంబంధాల చరిత్రను, అభివృద్ధి కోసం విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పి ఆచారణాత్మక ఉద్యమం చేసిన పూలే సిద్ధాంత అవసరాన్ని బహుజన వర్గాలు గుర్తించాల్సిన అవసరముంది.
"శూద్ర జాతిలో కొంతమంది ఈనాడు తాము మాలీలమని, కుంబీలమని, కంసాలులమని, దర్జీలమని, కుమ్మర్లమని, వడ్రంగులమని, వాళ్ళ వాళ్ళ వృత్తుల ప్రాతిపదికగా గొప్పగా చెప్పుకుంటారు. వీరి పూర్వీకులు మహార్లు, మాంగులు, మాదిగలు అనబడి పిలువబడే అంటరానివాల్ల పూర్వీకులు స్వయానా తోడబుట్టిన వాళ్ళని, రక్త బంధువులనీ, మన మన వంశ పరంపర మూలాన్ని జాడతీస్తే మనది ఒకటే మూల కుటుంబమని పాపం వాళ్లకు తెలియదు."
....మహాత్మ జ్యోతిరావు పూలే

మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొంది రాజ్యాలు ఏలుతున్న బ్రాహ్మణీయ ఆధిపత్య పార్టీల కుట్రలను బద్దలు కొట్టాల్సిన తరుణంలో ఉద్యమ నాయకత్వం వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజెప్పి వర్తమానంలో పూలే లాగా శోధించి భోధించి లక్ష్యం చేరుకోవాల్సిన అవసరముంది. భారతదేశంలోకి చొరబడిన ఆర్యులు ఒకే రక్త సంబంధీకులైన దేశ ప్రజల మధ్య కుల దొంతరలను, మతాలను చొప్పించి ఎన్నో అసమానతలు సృష్టించారు. ఆర్యుల పాలన, అంటరానితనం వల్లనే భారతదేశంలో మత మార్పిడులు ఎక్కువగా జరిగాయి. ఆర్య బాపండ్లు అమలు చేసిన అంటరానితనం, మనుధర్మ శాస్త్రం వల్లనే మెజార్టీ శూద్రులు ఆనాటి పాలక మతమైన ఇస్లాం, క్రిస్టియన్ మతాలలోకి మారారు. సమానత్వం కోసం, ఆత్మగౌరవం కోసమే శూద్రులు ఆనాడు ఇస్లాం మతంలోకి మారారని, సమానత్వం, స్వాభిమానం తో పాటు విద్య, వైద్య అవకాశాల కోసం శూద్రులు క్రిస్టియన్ మతంలోకి మారారనే సత్యంతో పాటు పూలే చెప్పిన రక్త సంబంధాల చరిత్రను ప్రజలకు తెలియజెప్పి బహుజన ఐక్యత కోసం కృషి చేయాలి. రెండు వేల సంవత్సరాల పాటు మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో అమలు పరచడం వల్లనే ప్రజలు ఇస్లాం, క్రిస్టియన్ మతంలోకి మారిన వాస్తవాన్ని తెలపాలి.
విదేశీ బ్రాహ్మణులు దేశీయులుగా ప్రచారం చేసుకుంటూ దేశ మూలవాసి ప్రజల నుండి విడిపోయిన ఇస్లాం, క్రిస్టియన్ ప్రజలను విదేశీయులుగా తప్పుడు ప్రచారం చేసి మత కల్లోలాలను సృష్టిస్తూ రాజ్యాధికారాన్ని కాపాడుకుంటున్న ఆధిపత్య కులాల కుట్రలను బద్దలు కొట్టాల్సిన అవసరముంది. ఇలాంటి భయంకర రాజకీయాలను ఎదురుకోవడం కోసం పూలే కాలం నుండి ఎన్నో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. పూలే, పెరియార్, అంబేడ్కర్, కాన్షీరాం వారసులు బహుజన రాజ్య స్థాపన కోసం ప్రయత్నాలు చేస్తుండగా ప్రగతిశీల శక్తులు "భారత్ బచావో" అంటూ నినదిస్తున్నారు. బహుజన, ప్రగతిశీల శక్తులు, బౌతికవాదులు పీడిత వర్గ ప్రజల ఐక్యత కోసం పూలే లాగా సత్య శోధన చేయాల్సిన అవసరముంది.
విద్యకు జ్యోతిబా పూలే సహకారం

విద్య లేనందున – జ్ఞానం లేకుండా పోయింది
జ్ఞానం లేనందున – నైతికత లేకుండా పోయింది
నైతికత లేనందున – ఐకమత్యం లేకుండా పోయింది
ఐకమత్యం లేనందున – శక్తి లేకుండా పోయింది
శక్తి లేనందున శూద్రులు అణచివేయబడ్డారు.
ఇన్ని అనర్థాలు కేవలం అవిద్య వల్లే జరిగిపోయాయి
...మహాత్మ జ్యోతిరావు పూలే

వేల ఏండ్లు భారతదేశ మూలవాసి ప్రజలను అణచివేసిన పురోహిత వర్గంపైన శూద్రులకు ఉండే పిచ్చి భక్తిని, వాళ్ళు ప్రజలపై రుద్దిన పనికిమాలిన చాదస్తాల్ని, మనిషి అభివృద్ధికి అడ్డంకి అయిన గుడ్డి నమ్మకాలను, పరంపరగా వస్తున్న చిత్ర విచిత్ర కల్లబొల్లి కథల్ని మహాత్మ జ్యోతిరావు పూలే అసహ్యంచుకొని శూద్రుల, అతి శూద్రుల దుస్థితికి, బానిసత్వానికి కారణం విద్య లేకపోవడం వల్లనే అని శాస్త్రం, మతం, సంఘాచారాలన్నీ మూఢ, స్వార్ధ మానవులు కల్పించినవేనని కంచు పదును లాంటి రాతలతో వాటిని ఖండించాడు. యుగ యుగాలుగా ఈ జడ సమాజంలో ఒదిగి ఉన్న చీకటిని, పేరుకుపోయిన కుళ్లను, స్వార్థాన్ని, తొలిగించడానికి చివరి నిమిషం వరకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్ర నేటి తరం సామాజిక ఉద్యమకారులకు, బహుజన రాజ్యం కోరుకునే వారికి ఎంతో స్ఫూర్తినిస్తుంది.
బ్రిటీష్ పాలనలోనే జన శ్రేయస్సుకు వ్యతిరేకమైన ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించిన పూలే పేద కుటుంబాలను ధ్వంసం చేసే కళ్ళు దుకాణాలను వ్యతిరేకించడమే కాకుండా ప్రాథమిక విద్యాభివృద్ధికి నిధులు కేటాయించాలని పోరాటం చేశారు. 19 వ శతాబ్దంలో పూలే రచించిన "గులాంగిరి" రచన దేశ మూలవాసి ప్రజల బానిసత్వానికి అద్దం పడుతుంది. ఈ రచన శూద్ర, అతి శూద్రులను పురోహిత వర్గం పైనున్న మానసిక దాస్యాన్ని ఒదులుకొమ్మని భోధించడమే కాకుండ సమాజంలోని కుళ్లను, దాన్ని కడిగి వేసే మార్గాన్ని సూచిస్తుంది. మత గ్రంధాలన్ని మాయాబజారు సరుకులేనని, వాటిలో ఏమి ఆలోచన, పరిశుద్ధతా, నాణ్యత, పవిత్రతా, ప్రామాణికతలు లేవని "గులాంగిరి" రుజువు చేసింది. సమసమాజ స్థాపన కోసం ప్రతి కులానికి జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాల్లో అవకాశాలు కల్పించాలని బ్రిటీష్ కాలంలోనే పూలే సూచించడం గొప్ప విషయం.

మహాత్మ బిరుదు

బ్రాహ్మణ సంస్కృతిలో అత్యంత దారుణంగా అణచివేయబడిన మహిళలు, అంటరానివారి అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి సత్యాన్ని శోధించడంతో పాటు కుల అసమానతలను తొలిగించడం, లింగ వివక్షకు వ్యతిరేకంగా, సామాజికన్యాయం కోసం కృషి చేసారు. పూలే ఉద్యమ ప్రాముఖ్యతను గుర్తించిన మహారాష్ట్ర సామాజిక కార్యకర్త విఠల్‌రావ్ కృష్ణాజీ వందేకర్ 1888 లో జ్యోతీరావ్ పూలే కి 'పూజ్యనీయుడు' లేదా 'మహోత్ముడు' అని అర్థం వచ్చే గౌరవప్రదమైన మహాత్మా బిరుదును ప్రదానం చేశారు. అప్పటి నుండి జ్యోతిరావు పూలే ను మహాత్మ అని గొప్పగా పిలుస్తున్నారు.

**జ్యోతిబా పూలే సంఘ సంస్కర్త**

సాంప్రదాయ బ్రాహ్మణులు, ఇతర ఉన్నత కులాలను "కపటవాదులు" అని దాడి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే అధికార వ్యతిరేక ప్రచారాన్ని నడిపాడు. రైతులు, శ్రామికవర్గంపై విధించిన పరిమితులను నిరోధించమని పోరాటం చేసాడు. విభిన్న నేపథ్యాలు కలిగిన అట్టడుగు కులాలకు చెందిన అతిథులను అతను తన ఇంటికి ఆహ్వానించాడు. సామాజిక సంస్కరణ కార్యక్రమాలన్నింటిలో తన భార్యను చేర్చుకోవడం ద్వారా తన అభిప్రాయాలను ఆచరణలో పెట్టాడు. జ్యోతిరావు చర్యలపై మండిపడిన సాంప్రదాయ బ్రాహ్మణులు అతను సామాజిక నియమాలు, నిబంధనలను భ్రష్ట పట్టించాడని ఆరోపించారు. అతను చాలా మంది క్రైస్తవ మిషనరీలకు ప్రాతినిధ్యం వహించాడని అభియోగాలు మోపారు. జ్యోతిరావు వెరవకుండా తనకు నిజాయితీగా మద్దతునిచ్చే బ్రాహ్మణ సోదరులతో కలిసి ఉద్యమాన్ని కొనసాగించి విజయం సాధించాడు.

మహాత్మా జ్యోతిబా పూలే భావజాలం

కుల వివక్ష యొక్క సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడటానికి జ్యోతిబాను ప్రేరేపించిన ఒక సంఘటన ఫలితంగా 1848లో భారతీయ సమాజంలో ఒక సామాజిక విప్లవం ప్రారంభమైంది. ఉన్నత కుల బ్రాహ్మణ కుటుంబానికి చెందిన తన స్నేహితుల వివాహానికి జ్యోతిరావుకు ఆహ్వానం అందింది. కానీ పెళ్లికొడుకు కుటుంబానికి జ్యోతిబా మూలాల గురించి తెలియడంతో, వారు పెళ్లిలో అతన్ని అవమానించి హింసించారు. ఆనాడు ఉన్న కుల వ్యవస్థను, సామాజిక పరిమితులను వ్యతిరేకించాలని నిర్ణయించుకున్నందున జ్యోతిరావు పూలే వేడుక నుండి పారిపోయారు. బ్రాహ్మణీయ ఆదిపత్యాన్ని కనికరం లేకుండా వ్యతిరేకించి మెజార్టీ ప్రజల సామాజికన్యాయం కోసం పని చేయడమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్న పూలే సామాజిక అన్యాయానికి గురైన ప్రజలందరి విముక్తి కోసం పనిచేశాడు.
థామస్ పైన్ యొక్క ప్రసిద్ధ గ్రంథం "ది రైట్స్ ఆఫ్ మ్యాన్" చదివిన తర్వాత పెద్ద ప్రభావానికి గురైన పూలే సామాజిక రుగ్మతలను పరిష్కరించడానికి మహిళలకు, అట్టడుగు కులాల సభ్యులకు విద్యను అందించడమే ఏకైక మార్గమని ఆయన భావించారు.

**జ్యోతిబా పూలే మరణం**

తన జీవితాంతం బ్రాహ్మణుల అణచివేత నుండి అంటరాని వారిని విడిపించడానికి కృషి చేసిన పూలే సామాజిక సంస్కర్త మరియు కార్యకర్త మాత్రమే కాదు, విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్‌గా, సాగుదారుగా కూడా పనిచేసిన పూలే 1876 ??– 1883 మధ్య పూనా మునిసిపాలిటీ కమిషనర్‌గా ఉన్నారు. 1827 ఏప్రిల్ 11 న మహారాష్ట్రలోని సతార జిల్లాలో చిమ్నా పూలే, గోవిందరావు పూలే లకు జన్మించిన పూలే 28 నవంబర్ 1890న మరణించారు అని ఈ సందర్భంగా జాతికి మహాత్మ జ్యోతిబాపూలే గారు చేసిన సేవలను గుర్తుకు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పూలే విగ్రహ కమిటీ నాయకులు వనం కుమారస్వామి, వంగరి సురేష్, సాదుల రంజిత్, చీర రాజు, ఆవునూరి కుమారస్వామి, లతోపాటు సామాజిక ఉద్యమకారులు కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి!



రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.
గురువారం మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, జ్యోతి రావు పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను పూర్తి చేసే క్రమంలో ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందని అన్నారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, కులవివక్షకు వ్యతిరేకంగా, మహిళలకు అండగా ఉంటూ ప్రస్తుతం అందరికీ విద్యను అందించేందుకు కృషి చేసిన ఘనత మహాత్మా జ్యోతిబా పూలేకు దక్కుతుందని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, బిసి సంక్షేమ అధికారి విమల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



చెన్నూరు ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): చెన్నూరు పట్టణం లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలదండ లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంధకారంలో ఉన్న భారతదేశంలో వెలుగును పంచిన మహనీయుడని ఆ కాలంలోనే మహిళల అభివృద్ధికి విద్య ఎంతో తోడ్పడుతుందని బాల్య వివాహం నిర్మూలించాలని కుల వ్యవస్థ నిర్మూలించాలని పోరాడిన మహనీయుడని అని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జ్యోతిరావు పూలే సూచించిన మార్గంలో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయ కోసం పార్టీ పనిచేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్, చీర్ల సుధాకర్ రెడ్డి, కుర్మా సత్యనారాయణ గౌడ్, పాతాళ నాగరాజు, కడవండి మహేష్, చిన్నూర్ రాజేష్, బొడ్డు రాకేష్, లింగంపల్లి మహేష్, బొమ్మ రమేష్ రెడ్డి,జడల సతీష్,నారాయణ, సుశీల్ కుమార్, చింతల శ్రీనివాస్, చెన్న వెంకటేశ్వర్,కరీం,సలీం,పోగుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

## ముస్లింల పవిత్ర పండుగ.



నర్సంపేట ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): రంజాన్ పండుగ ను గురువారం ఉదయం 9:30 గంటలకు మాదన్నపేట రోడ్డు ఈద్గాయందు భక్తిశ్రద్ధలతో జరుపుకోన్నారు. ఈ యొక్క నమాజు ముస్లిం సోదరులందరూ 30 రోజులు ఉపవాస దీక్షలు చేసి అనంతరం 30 రోజులు రంజాన్ ప్రత్యేకత తరాబి నమాజును పట్టించి 31 వ రోజున ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజ్ ఈద్గాలో జరుపుకున్నారు.

ఈ నమాజ్ ను మత గురువు ఇమామ్ హబీబుల్ రహమాన్ చేసారు. అనంతరం పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. చనిపోయిన బంధువుల పేరుపై దానధర్మాలు చేస్తూ ముస్లిం స్మశాన వాటికకు వెళ్లి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కుల మతాలకతీతంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరికొకరు స్నేహభావం ప్రేమను చాటుకుంటూ అలింగనం చేస్తూ శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ముస్లిం నాయకులు తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, జామా మజీద్ సదర్ మహ్మద్ నబీ సాబ్, కార్యదర్శి మహమ్మద్ హబీబ్,
మహమ్మద్ మసూద్ అలీబేగ్, మహ్మద్ అయు ఖాన్, మహమ్మద్ నూమాన్, మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ సమ్ దాని తదితర ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్





మంచిర్యాల ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): ప్రేమ త్యాగాలకు ప్రతీక రంజాన్ చెన్నూరు పట్టణం లొ ముస్లిం సోదరులు దర్గా వద్ద గురువారం కఠోర ఉపవాస దీక్షలు చేసి ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన చేసి రంజాన్ పండుగ ను సంతోషంగా జరుపుకున్నారు చెన్నూరు ముస్లిం సోదరులురంజాన్ పండుగను పట్టణంలోని ముస్లిం సోదరులు గురువారం రోజున భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు ప్రత్యేక రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలులు చేసిన ముస్లింలు పండుగ రోజున ఉపవాస దీక్షను విరమించారు జుల్ఫకర్ సాబ్ కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్ అహ్మద్ షకీల్ అఖిల్ జావిద్ ముజాహిద్ ఇమ్రాన్ మతిన్ రెహమాన్ ఒకరినొకరు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపు కున్నారు

# మాదిగ విద్యార్థి సమైక్య ఎమ్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలు...

## ఎమ్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్...



అచ్చంపేట 2024 ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా....భారత దేశ ఏకైక మహాత్ముడు ..అంభేద్కర్ గురువు ,,మహాత్మా జ్యోతి రావు పూలే ....జయంతి పండగ నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుక్కపురం మహేష్ మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన మాలికులంలో జన్మించి భారతదేశానికి మార్గదర్శనం చేసిన మహనీయులు ఎందరో పూలే నుండి స్ఫూర్తి పొంది సంఘ సంస్కరణలు చేపట్టారు అని ఆయన అన్నారు. సమాజంలో నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాలు, ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంగ్లాండు వారి వలస పాలన, బ్రాహ్మణాధిక్యత, దురాగతాలు, బాల్య వివాహాలు కొనసాగుతున్న కాలంలో జన్మించి స్వయంకృషితో దేశానికి వెలుగుదివ్వె అయ్యారు. మరాఠీలో, ఇంగ్లీషులో చదువుకొని, రెండు భాషల్లోను అనేక రచనలు చేశారు. సామాజిక ఉద్యమకారుడిగా పూలే స్పర్శించని అంశం లేదు. కుటుంబ వ్యవస్థలో కొనసాగుతున్న వివక్షను ప్రశ్నించారు. మనుషులందరూ సమానమేనని, దేవుడు ఒక్కడే అని, దేవుడు ముందు అందరూ సమానమేనని, దేవుడ్ని కొలవడానికి మధ్యవర్తిగా పూజారులు, బ్రాహ్మణులు అక్కరలేదని ఫూలే ప్రబోధించారు. మనిషిని మనిషిగా గౌరవించాలని, కులాన్నిబట్టి కాదని, జీవితమంతా పోరాడారు. రాజుల కాలంనాటి దౌర్జన్యాలను ఎదిరించారు. పాశ్చాత్య దేశాల్లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను, విలువలను, సంస్కృతిని, జీవన విధానాన్ని అధ్యయనం చేశారు. థామస్ పెయిన్ 1791లో రాసిన 'మానవ హక్కులు' పుస్తకం, అమెరికా అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రను చదివి, ఫ్రెంచి విప్లవం గురించి అధ్యయనం చేసి ఎంతో ప్రభావితులయ్యారు. భారతదేశం అలా కులాలు లేకుండా ఆ విద్య నుండి బయటపడి ఎదగాలని ఆకాంక్షించారు. అన్నిటికీ ఆధునిక విద్య ముఖ్యమని భావించారు. మూఢ నమ్మకాలను తొలగిస్తే తప్ప ప్రజలు చైతన్యవంతులు కారని, ఉద్యమించారు. ఏ కులం గొప్పది కాదు, ఏ కులం చిన్నది కాదు, అన్ని కులాలు సమానమే అని భావించిన ఫూలే బ్రాహ్మణులను కూడా కలుపుకొని అనేక సంఘసంస్కరణలను చేపట్టారు. స్త్రీవిద్యకు ప్రాధాన్యతనిచ్చారు. వితంతువుల కష్టాలను చూసి చలించిపోయారు. బాల్య వివాహాల వల్ల, 15-20 ఏళ్ళ లోపే వితంతువులై దుర్భర జీవితం జీవిస్తూ తల్లులైన వారి గర్భశోకాన్ని గమనించారు. గర్భస్రావాలవల్ల చనిపోతున్న వితంతువులను మానవతా దృక్పథంతో చేరదీసి వారు పిల్లల్ని కనాలని, ఆ పిల్లలను సాదరంగా పెంచి పోషించాలని, వారి కోసం స్కూళ్ళను, హాస్టళ్ళను ప్రారంభించారు. నిమ్నవర్గాల బాలబాలికలకు విద్య అందిస్తే రాబోయే తరం ఎంతగానో ఎదుగుతుందని భావించారు. ఫూలే కృషిని గమనించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తండ్రి రామ్జీ ఎంతగానో ప్రభావితులయ్యారు. తన పిల్లలను బాగా చదివించాలని భావించారు. ఆనాటి సమాజంలో బాల్య వివాహాలే జరిగేవి. సావిత్రిబాయి ఫూలేతో జ్యోతిబా ఫూలే పెళ్ళి జరిగినప్పుడు ఇద్దరూ మైనారిటీ తీరనివారే. సావిత్రిబాయిని విద్యా వంతురాలిని చేసి, ఉపాధ్యాయు రాలిగా తీర్చిదిద్ది పాఠశాలను నడిపించారు. ఎంతో సంస్కారాన్ని అలవర్చుకున్న సావిత్రిబాయి ఫూలే ప్లేగువ్యాధి బాధితులకు సేవలు చేస్తూ ప్లేగు వ్యాధితోనే మరణించారు. ప్లేగు వ్యాధి అంటువ్యాధి అని తెలిసి కూడా జ్యోతిరావు ఫూలే 1890లో చనిపోయిన తర్వాత కూడా తన సేవలను కొనసాగించి ప్లేగువ్యాధితో 1897లో మరణించారు. ఇలా ఆదర్శ ఇల్లాలిగా, ఉపాధ్యాయురాలిగా, సంఘసేవకురాలిగా సావిత్రిఫూలే ఎదిగి దేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ప్రసిద్ధికెక్కింది. ఇలా తన చుట్టూత ఉన్న ప్రజలను, ఎందరో మిత్రుల ఎదుగుదలకు, సమాజం కోసం, సంఘ సంస్కరణల కోసం కృషి చేశారు. జ్యోతిరావు ఫూలే కృషి దేశంలోని ఆనాటి సంఘసంస్కర్తలను, జాతీయ నాయకులను ఎంతగానో ఆకర్షించింది. తమకన్నా చిన్నవాడైనప్పటికీ ఫూలేను ఒక గురువుగా భావించి, నిమ్నవర్గాల విద్య కోసం, స్త్రీ విద్య కోసం, మూఢ నమ్మకాల నిర్మూలన కోసం, కులవివక్ష నిర్మూలన కోసం ఎందరో కృషి చేశారు. మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్య ప్రదేశ్ ప్రాంతాల్లో వందలాది పాఠశాలలు వెలిశాయి. బరోడా మహారాజు శాయాజీ గైక్వాడ్ ఫూలే నుండి స్ఫూర్తి పొంది పాఠశాలలను ప్రారంభించారు. నేడు మనం ఇలా సమాన హక్కులతో, ఆధునిక విద్య అందుకుంటూ, ఆధునిక సైన్స్, టెక్నాలజీతో అభివృద్ధి చెందడానికి వెనుక జ్యోతిరావు ఫూలే వేసిన మార్గం ఎంతో గొప్పది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి ఎందరో మహనీయులు ఫూలే ఆశయాలను ముందుకు తీసుకొని నడిచారు. ఫూలేకు సంతానం కాలేదని, రెండో పెళ్ళి చేసుకోమని తండ్రి గోవిందరావు ఫూలే శతవిధాల ప్రయత్నించినా, జ్యోతిరావు ఫూలే అందుకు నిరాకరించాడు. ఒకవేళ నాలోనే లోపం ఉంటే భార్యకు రెండో పెళ్ళి చేయడానికి సిద్ధపడతారా అని తండ్రిని ఎదురు ప్రశ్నించాడు. పిల్లలు లేకపోతే పున్నామ నరకం దాటలేమనే నమ్మకం వల్ల గోవిందరావు కొడుకును ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని ఆదేశించాడు. ఇంట్లోంచి వెళ్ళిపోయి అనేక కష్టాలను ఎదుర్కొని తన లక్ష్యం వైపు సాగిపోయిన ధీరుడు జ్యోతిరావు ఫూలే. బ్రాహ్మణులు జ్యోతిరావు ఫూలేను హత్య చేయించాలని చూశారు. హత్య చేయడానికి వచ్చినవారిని కూడా మార్చి జీవితమంతా తన అనుచరులుగా తీర్చిదిద్దిన గొప్ప మానవతావాది ఫూలే. బ్రాహ్మణులు అందరికీ విద్య నేర్పరని, బ్రాహ్మణేతరులను ఉపాధ్యాయులుగా నియమించాలని హంటర్ కమీషన్ ముందు విన్నవించి సాధించారు ఫూలే. ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనపై దేశంలోని చిన్నా, పెద్దా రాజులు ఏకమై 1857లో పెద్ద తిరుగుబాటు లేవదీశారు. దీన్ని చాలామంది మొదటి భారత స్వాతంత్ర్య పోరాటం అని పేర్కొన్నారు. ఈ విషయంలో మహాత్మా జ్యోతిబా ఫూలే భిన్నంగా ఆలోచించారు. బ్రిటీష్ వాళ్ళు ఆధునిక ప్రజాస్వామిక విలువలతో, ఆధునిక ప్రజాస్వామిక వ్యవస్థను, ఆధునిక విద్యను, ఆధునిక పరిశ్రమలను నెలకొల్పుతూ భారతీయ సమాజాన్ని ఈ దేశంలోని సర్వ అనర్థాలను కుల వివక్షను, అవిద్యను తొలగించడానికి సహకరించే అభ్యుదయవాదులని ఆశించారు. కాగా తిరుగుబాటు చేసిన రాజులు, సంస్థానాలు అన్నీ ప్రజలను అష్టకష్టాల పాలుచేసి బ్రాహ్మణ ఆధిపత్యాన్ని, కులవ్యవస్థ, నిమ్నవర్గాల అణచివేతను నిరంతరం కొనసాగిస్తున్న దౌర్జన్యకారులని, వారి చేతుల్లోకి తిరిగి భారతదేశం వెళ్లకూడదని ఫూలే భావించి చర్చించారు .ఆనాటి సంఘ సంస్కర్తలంతా ఇలాగే భావించారనే విషయం మరచిపోకూడదు. సంఘసంస్కరణలకు బ్రిటీష్ ప్రభుత్వం ఆధునిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి బ్రాహ్మణేతరులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అంగీకరించింది. క్రమంగా ఇంగ్లీషు విద్యను, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను బ్రిటీష్ ప్రభుత్వం అందిస్తూ, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపి పరిమిత స్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతులు ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం కావాలని భారతీయులు కోరినప్పుడు అందుకు తగు విధంగా కొంతకాలం తమ నాయకత్వంలో శాసనసభలను, చట్టసభలను ఏర్పాటు చేసుకొని నడిపించాలని బ్రిటిష్ ప్రభుత్వం భావించింది. అలా ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి బ్రిటీష్ పాలనలో ఉన్న ప్రాంతాల్లో ఎన్నికలు జరిపి ముఖ్యమంత్రులను, మంత్రులను నియమించి స్వయం పాలనకు మార్గం వేశారు. 1935లో భారత స్వాతంత్ర్య చట్టం ఏర్పాటు చేసి, దేశ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించారు. ఈ పరిణామాలన్నీ బ్రిటిష్ ప్రభుత్వం ద్వారానే సాగాయి. రాజాస్థానాలు, సంస్థానాలు ఈ విషయాల్లో చాలా వెనుకబడిపోయాయి. నైజాం రాజ్యం అందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ. నైజాం రాజ్యంలో వెనుకబడిన సమాజం కొనసాగడానికి నైజాం పాలనకూడా ఒక కారణం. ఇలా చూసినపుడు వందేళ్ళ ముందుచూపుతో ఆనాటి సంఘసంస్కర్తలు ఆలోచించారని బ్రిటిష్ ప్రభుత్వం వల్ల జరగాల్సిన పనులు, సంస్కరణలు ఎన్నో వున్నాయని గుర్తించారని అందులో మహాత్మా జ్యోతిరావు ఫూలే ఒకరని గుర్తుచేసుకోవడం అవసరం. బ్రిటిష్ పాలన కాలంలోనే కార్మికవర్గ సమస్యల గురించి, కూలీల గురించి ఎన్.ఎమ్. లోఖండే, రామయ్య తదితర మిత్రులతో కలిసి 1873లో 'సత్యశోధక సమాజ్' స్థాపించారు. కార్మికుల దుర్భర జీవితాలను చూసి చలించిపోయారు. 16 గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించి 12 గంటల పని విధానాన్ని సాధించారు. ఇలా యూరప్, అమెరికా దేశాలతో సమానంగా ముంబాయి బట్టల మిల్లు కార్మికుల హక్కులు సాధించుకోవడంలో భారతీయ తొలి కార్మికవర్గ ఉద్యమాల నిర్మాణంలో లోఖండే, ఫూలే, రామయ్య తదితరులు నిర్వహించిన పాత్ర మహోన్నతమైనది. గ్రామాల్లో వ్యవసాయదారులపై వడ్డీవ్యాపారుల, స్థానిక పెత్తందార్ల దౌర్జన్యం, అణచివేత ఎంతోకాలం సాగదని, వారికోసం ఫూలే ప్రత్యేకంగా కృషి చేశారు. ఎన్నో రచనలు చేశారు. జ్యోతిరావు ఫూలే గొప్ప గ్రంథకర్త. ఇంగ్లీషులో, మరాఠీలో రాసిన అనేక గ్రంథాలు భారతీయ భాషల్లోకి అనువదించడం అవసరం. సార్వజనీయ సభను ఏర్పాటు చేసి అందులోని సభ్యులు తమ కొడుకులను, బిడ్డలను, విద్యావంతులను చేయడానికి ప్రతిజ్ఞ చేయించేవారు. స్త్రీ పురుషుల్లో స్త్రీలే ప్రకృతిపరంగా ఆధిపత్యం కలవారు. ఎవరైనా అందరి ఋణం తీర్చవచ్చు కానీ, జన్మనిచ్చిన తల్లి ఋణం ఎన్నటికీ తీర్చుకోలేరు. స్త్రీ లేకుండా ఏ ఇల్లు, ఏ కుటుంబం మనజాలదు. స్త్రీ స్వార్థరహితంగా తల్లి హృదయంతో అందర్నీ సంరక్షిస్తుంది. స్త్రీ బలహీనురాలు కావడం వల్ల పురుషుడు స్వార్థపరుడై స్త్రీలను అణచిపెడుతూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ రావడం వల్ల సమాజం ఇలా దుర్మార్గంగా, స్వార్థపూరితంగా మారింది అని మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆనాడే స్త్రీల మహోన్నత కృషిని, మహనీయ సంస్కృతిని శ్వాసించారు. ఆధునిక భారతీయ సమాజాన్ని కొన్ని విషయాల్లో సంస్కరించడానికి ఎందరో సంస్కర్తలు పుట్టారు. కానీ కుల నిర్మూలనకోసం, సమాజ పునర్నిర్మాణం కోసం మొట్టమొదట దారులు వేసిన మహనీయుడు, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు దున్న లక్ష్మేశ్వర్, మానవ హక్కుల సంఘం నేత పోలె నరేందర్, ఎమ్ఎస్ఎఫ్ నాయకులు బర్పటి రాజు ,బాబు ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు...



హైదరాబాద్,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): ఒక సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమ%శీ% అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారంఅచ్చంపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్‌గా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



పర్వతగిరి ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) బడుగు బలహిన వర్గాల చదువు నేర్పిన తొలి మహాత్ముడు బహుజన జీవుల జీవన దీపం మహాత్మ జ్యోతిబాపూలే అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. మండలంలోని గోపనపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్య హక్కులు ఉండాలని స్త్రీలు సంఘంలో భాగస్వామ్యం కావాల్సిందేనని పోరాటం చేసి దేశాన్ని మేల్కొల్పిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందరు రాజు సరిత క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


# రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళులు!



హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : దేశంలో బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్తుంది బిజెపిని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే జ్యోతిరావు పూలే గారికి ఇచ్చే ఘనమైన నివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల. చక్రపాణి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు 197వ జయంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. చుక్కయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ...... మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా జీవితం మొత్తం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు సత్యశోధక్ సంస్థను ఏర్పాటు చేసి భర్త చనిపోయిన మహిళలకు తిరిగి పునర వివాహము గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారికి అండగా నిలబడ్డాడు తన భార్యకు విద్య నేర్పి తద్వారా సమాజంలో ఉన్న స్త్రీ లోకానికి అంతా విద్యను విద్యనందించడంలో అనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. మనువాద సిద్ధాంతాన్ని మంట కలపాలని జీవిత మొత్తం పరితపించాడు దాని స్థానంలోనే భారత రాజ్యాంగాన్ని నేడు దేశంలో అమలవుతుంది ఆ రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్ర పందుతుంది కాబట్టి అచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, మంద సంపత్, కాడబోయిన లింగయ్య నాయకులు ఓరుగంటి సాంబయ్య రమేష్ రాజు రవి రమేష్ జయశ్రీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఆట మొదలైంది...

## మున్సిపల్ ఎన్నికల వరకు పేట బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటి...?



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి)నారాయణపేట నియోజకవర్గం లో గడిచిన 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పార్టీ అసమ్మతి సెగలు ఒక్కొక్కటిగా బయటికి రావడంతో ఆ పార్టీలో తీవ్ర అసంతృప్తి వాదులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవ అన్నట్లు గడిచిన 10 సంవత్సరాల పాలన లో ఏ ఒక్క కార్యకర్త నాయకుడు పక్క పార్టీ ఆలోచన లేకుండా గడిపారు. దీనికి కారణం రాజు హుకుం తో గత్యంతరం లేక కట్టుబడి 10 సంవత్సరాల గడ్డు కాలాన్ని గడిపినట్లు భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులు అంటున్నారు. నేడు ఆ పార్టీలో కొందరు విచ్ఛిన్నమై కాంగ్రెస్ గూటికి చేరుతున్న నాయకులు ఊపిరి పీల్చుకుంటున్నారు. దీనితో వచ్చే నారాయణపేట మున్సిపల్ ఎన్నికల వరకు భారత రాష్ట్ర సమితి పార్టీ లో ఎవరు ఉంటారో ఎవరు పోతారు అనే సందిగ్ధంలో ఆది నాయకులు ఉన్నారు. కాగా గత కొంత కాలం క్రితం సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ నరసింహారెడ్డి, నేడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ నవాజ్ మూస ఆయన అనుచర గణం సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు అయోమయంలో పడ్డారు. తెలంగాణ పార్టీ ఆవిర్భావ దినాలలో సరాఫ్ నాగరాజు కేవలం ఎనిమిది మందితో నారాయణపేటలో పార్టీని ప్రారంభించారు. నాటినుండి ఒంటి చేత్తో పార్టీని నడుపుకుంటూ వచ్చిన సరాఫ్ నాగరాజుకు సరైన గుర్తింపు దక్కకపోవడంతో ఆ పార్టీలో గడ్డు కాలాని గడిపినట్లు తెలిపారు. పార్టీలో ఆయనకు తీరని భంగపాటు జరగడంతో కాంగ్రెస్ గూటికి చేరుకున్నట్లు తెలిపారు. దీనితో రాబోయే మున్సిపల్ ఎన్నికల వరకు భారత రాష్ట్ర సమితి పార్టీ ఖాళీ అవుతుందా ఎంతమంది ఉంటారు అని లెక్కలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం చైర్మన్ వైస్ చైర్మన్ తో కలిపి పదిమందికి కౌన్సిలర్లు వారే ఉన్నారు. చైర్మన్ పదవి కోసం గతంలో ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు ప్రకటించడంతో చైర్మన్ , వైస్ చైర్మన్ స్థానాలు భారత రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు మారడంతో వచ్చే మున్సిపల్ ఎన్నికల వరకు పరిస్థితి ఎలా ఉంటుందో బేరీజు వేసుకుంటున్నారు. మరి వచ్చే మున్సిపల్ ఎన్నికల వరకు వేచి చూద్దాం. నారాయణపేట సివిఅర్ భవన్ లో రాష్ట్ర సలహాదారులు, మాజీ ఎంపి,ఎపి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి, మాజీ డిసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో పేట టి. ఆర్.ఎస్ వ్యవస్తాపకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ ఆయన అనుచరులు

# ఈ నెల13వ తేదీన మంథనిలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయండి.



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) ఈనెల 13 శనివారం మంథనిలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సభను విజయవంతం చేయవలసిందిగా దండు రమేష్ గురువారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంభ సభ్యులు,దుద్దిళ్ల అభిమానులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాల్లు,యూత్ కాంగ్రెస్,దళిత కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, అన్ని అనుబంధ నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# మత సామ్రాస్యానికి ప్రతిక రంజాన్.!

– రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ అఖిల్ పాషా



హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : మత సామ్రాస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా అన్నారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకుని సుబేదారిలోని పీర్దోస్ మసీదులో ఈద్ నమాజ్ చదివి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అఖిల్ పాషా మాట్లాడుతూ త్వరలోనే దేశంలో మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ముస్లింలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అభివర్ణించారు.

## సికింద్రాబాద్ లో మరోసారి బీజేపీ జెండా

సికింద్రాబాద్ ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంపై మరోసారి బీజేపీ జెండాను ఎగురవేస్తామని పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు అన్నారు. బర్కత్ పురాలోని నగర కార్యాలయంలో అంబర్ పేట్, నాంపల్లి నియోజకవర్గల సమావేశం జరిగింది. దేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుందని అయన పేర్కొన్నారు. పార్టీ నేతలు చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంథని అసెంబ్లీ కో-ఆర్డినేటర్‌గా ఎర్రవెల్లి విలాస్ రావు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)



లోకసభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంథని అసెంబ్లీ కోఆర్డినేటర్ గా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎర్రవెల్లి విలాస్ రావు ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి,శ్రీపాద ట్రెస్ట్ చేర్మెన్ దుద్దిల్ల శ్రీను బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలతోపాటు ధన్యవాదాలు తెలిపారు ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్న పార్లమెంట్ పరిదిలో మంథని నుండి అత్యధిక మెజారిటీ తెచ్చేలా అలానే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీ కి కనుకగా ఇవ్వనున్నాట్లు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ%శీ% మంథని అసెంబ్లీ కో -ఆర్డినేటర్ ఎర్రవేల్లి విలాస్ రావు పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే ఘనంగా 197వ జయంతి వేడుక

ఖమ్మం ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి): ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ ఎదుట మాహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మ జ్యోతిబాపూలే భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణం లో మహనీయుల విగ్రహాలకు వివిధ కుల సంఘాలు ప్రజా సంఘాలు. పూలే అంబేద్కర్ అభ్యుదయవాదులు. మేధావులుపాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 14 స్థానిక అంబేద్కర్ సెంటర్ జడ్పీ నుండి పూలే అంబేద్కర్ శోభాయాత్ర ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు వెంకటరమణా యాదవ్ ( తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ) పెళ్లూరు విజయ్ కుమార్ ( పూలే అంబేద్కర్ ఐడియాలజీ సొసైటీ చైర్మన్) భానోత్ కిషన్ నాయక్. ( సేవాలాల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు) గుంతెటి వీరభద్రం ( ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు) పొడగంటి



రాంబాబు( పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కన్వీనర్ ) పగిడి ముక్కుల విజయ్ కుమార్. దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు, ఆకారపు కృష్ణవేణి. ఏక లక్ష్మి. గన్నోజ్ గోవిందమ్మ.

చంద్రకళ. కందిమల్ల చంద్రశేఖర్. అరవపల్లి కోటేశ్వరరావు. లింగన్న బోయిన లక్ష్మణ్. లింగం నాగేశ్వరరావు. నాగమణి. రెడ్డి బోయిన వరలక్ష్మి. ఊర్మిళ సంకినేని వంశీ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు...

అచ్చంపేట2024 ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా....ఒక సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.గురువారం

అచ్చంపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్‌గా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు...

: కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని ముస్లిం మైనారిటీ సోదరులు రంజాన్ పర్వదినం పండుగ సందర్భంగా భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వారందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు సాదర భావంతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి ):ముస్లిం సోదర, సోదరీమణులందరికి మంత్రి వర్యులు లిగౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారులి గొల్లగూడెం రోడ్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని



ఆకాంక్షించారు.

నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరి తో ఇంటిల్లి పాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాయల నాగేశ్వరావు ,జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ , సాదు రమేష్ రెడ్డి , నగర అధ్యక్షులు జావిద్ , మిక్కిలినేని నరేంద్ర ,రావూరి సైదాబాబు,చావా నారాయణ రావు, ఆళ్ల అంజిరెడ్డి,పుచ్చకాయల వీరభద్రం,తోటకూరి శివయ్య, అబ్దుల్ రషీద్,పాలకుర్తి నాగేశ్వరావు,ఎండి అష్రిఫ్, తుంపాల కృష్ణమోహన్ కార్పొరేటర్ కమర్తపు మురళి ,కమతం రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

## జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన ఇ.వి. శ్రీనివాస్ రావు




హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : జ్యోతిరావు పూలే విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం రోజున కాకతీయ యూనివర్సిటీ ఆవరణంలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, టీపీసీసీ కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు

**రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి**

జిన్నారం మండలం ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): శివానగర్ గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన రంజాన్ పండుగ విందు కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ సోలక్ పల్లి మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇలాగే కులమతాలకు భేదాభిప్రాయాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ



కార్యక్రమంలో శివానగర్ మాజీ సర్పంచ్ పూజారి రాజు మహేష్ గౌడ్ నర్సింలు రాము పొట్ట సుధకర్ రవీందర్ బండమీద శీను శ్రీరాములు కృష్ణారెడ్డి గోపాల్ రెడ్డి సాజిత్ బాల్ రాజ్ మైనార్టీ సోదరులు నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి ),ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపదాస్ మున్షీ నివాసంలో వారి సమక్షంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి జెనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,14వ డివిజన్ కార్పొరేటర్ కర్నేటి రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరీ, ఎన్ఎంసీ బిఆర్ఎస్ జెనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి అనుచరులు, యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేస్తూ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, వెంగయ్య చౌదరీ, రమేష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, తలారి సాయి ముదిరాజ్, యువ కిరణ్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు...



అనంతగిరి, ఏప్రిల్ (వుదయం ప్రతినిధి ):ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలు అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఖానాపురం మైనార్టీ యూత్ అధ్యక్షుడు షేక్ సుభాని స్వగృహం వద్ద రంజాన్ వేడుకలలో గౌడ సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్ ,గుండు వేలాద్రి గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో రంజాన్ పర్వదిన సందర్భంగా కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ను వారి నివాసంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మర్యాద పూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాసాని సుధాకర్, సుజాత, బాలాజీ నాయక్, విజయలక్ష్మి, సీనియర్ నాయకులు రవి కాంత్, సుబ్బారావు, బొర్రా చందు,చంద్రగిరి సతీష్, నాయకులు దశరథ్, నీరుడు యాదగిరి, కమ్మేట కృష్ణ, మహిళా అధ్యక్షురాలు అర్పిత, యువ నాయకులు ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వేడుకలు.

ధర్మసాగర్ ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు( ఎం ఎస్ పి )జిల్లా అధికార ప్రతినిధి పాల్గొనిముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ, తేదీ 11- 04-1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించాడు. జ్యోతిరావు ఫూలే సంవత్సరకాల వయసులోనే తన తల్లి మరణించడం జరిగినది. తదుపరి తాను చదువుకునే రోజుల్లో కొంతకాలం విద్యాను అభ్యసించి తదుపరి విద్యను కొనసాగించే క్రమంలో చదువు మధ్యలోనే నిలిపివేసి తన తండ్రి తో వ్యవసాయ పనులకు సహాయపడేవారు అప్పుడప్పుడు తక్కువ కాలంలో స్కూలుకు వెళ్లేవాడు.జ్యోతిరావు పూలే స్కూలుకు రెగ్యులర్ గా వెళ్ళని విషయాన్ని గమనించిన ఒక ముస్లిం టీచర్ ఒక క్రిస్టియన్ కుల పెద్ద జ్యోతిరావు పూలే ని స్కూలుకు పంపాలని తాను గొప్ప వ్యక్తి అవుతాడని తన తండ్రి కి చెప్పడం వల్ల అప్పుడు జ్యోతిరావు పూలే ని తన తండ్రి స్కూలుకు పంపినారు. స్కూల్లో చదువుకునే రోజుల్లో అంటరానితనానికి అప్పట్లోనే



గుర్తైనారు. తాను 11 వ ఏటనే సావిత్రిబాయి పూలే ని వివాహం చేసుకున్నాడు. ఆ రోజులలో మహిళలు ఇంటి వరకే పరిమితం అయ్యే పరస్థితులలో జ్యోతిరావు పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే తో మొదట్లోనే 1947 ఒక పాఠశాలలను ఏర్పాటు చేసి అందులో మహిళలు అంటరాని కులాలకు చెందిన ప్రజలను ఒక పాఠశాలలో చేర్పించి వారికి విద్యను అభ్యసించేవారు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసి ఈ యొక్క సమాజంలో గొప్ప పేరు తెచ్చుకున్నారు .కావున రానున్న రోజుల్లో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు కొట్టే కళ్యాణ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,సోంపెల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, చిలుక రాజు ఎమ్మార్పీఎస్ గ్రామా శాఖ అధ్యక్షులు, మట్టడ బాలస్వామి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, సింగారపు పవన్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మాచర్ల బాబు వి హెచ్ పి ఎస్ మండల నాయకులు, సింగారపు అరవింద్ నక్క విక్కి ,నందు,నిమిల్, సాగర్ సల్మాన్ ,సందీప్,అర్చకు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత**

యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మహనీయులు సంఘసంస్కర్త కుల వివక్ష పితృస్వామ్య భావజాలానికి



వ్యతిరేకంగా పోరాటం చేసి బాలికల విద్య, వితంతువుల పునర్వివాహానికి కృషి ,బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కోసం పరితపించిన మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాల వేసి ఘననివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి కోరే భిక్షపతి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ పట్టణ అధ్యక్షుడు కోరే వెంకన్న మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, కార్మిక విభాగం మండల సెక్రెటరీ కదిరే నవీన్, సీనియర్ మండల నాయకులు నాతి రాజు గౌడ్, ఉపేందర్ రెడ్డి అబ్బ సాయిలు, మాద సత్తయ్య గౌడ్, ఎలిమినేటి ఎలేందర్, ఎండి అహ్మద్, గట్టు విశాల్, వినయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నారాయణఖేడ్, ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): జిన్నారం మండలం మాదారం గ్రామంలో గురువారం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతిని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నియోజకవర్గ విద్యార్థి జేఏసీ నాయకుడు విజయ్ కుమార్ గౌడ్, దళ్ అధ్యక్షుడు సంపత్ కుమార్ పూలమాలలు వేసి యువకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ.. సంఘసంస్కర్తగా జ్యోతిరావు పూలే ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు

# ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నాయకులు







నారాయణపేట జిల్లా ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి)ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ అధికార ప్రతి నిది జితేందర్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులలో పాల్గొన్నారు. శివాజీ నగర్ లోని మున్సిపల్ కౌన్స్ లర్ అమిరొద్దీన్, ఉర్దూ పత్రిక సీనియర్ విలేకరి అయిన ముజాహిద్ సిద్ధికి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి జితేందర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి , డిసిసిబి మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ మున్సిపల్ కౌన్సిలర్ సలీం, కాంగ్రెస్ యువ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, ధన్వాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు నరహరి ముదిరాజ్ లతో పాటు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన 35 వ వార్డు ఇంచార్జ్

గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములోని 35 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుంటల రవి కుమార్. 35 వ వార్డు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసము నేటితో ముగిసిందని ముప్పై రోజులు ఉపవాస దీక్షలు చేసి నేడు పవిత్ర దినంగా కొలిచే ఈద్ ఉల్ ఫీతర్ రంజాన్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గా దగ్గర ప్రత్యేక నమాజ్ చేశారు. 35 వ వార్డుముస్లిమ్ సోదరులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# చంద్రగిరి టీడీపీలో ఫుల్ జోష్.

- పార్టీలో చేరిన యంగ్ లీడర్ డాలర్స్ దివాకర్ రెడ్డి.
- సైకిల్ ఎక్కిన మరి కొందరు వైసీపీ నేతలు.
- గెలుపు లాంఛనమే అంటున్న క్యాడర్.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఫుల్ జోష్ లో ఉంది. నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, యంగ్ లీడర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాయునాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతో పాటు భారీ అనుచర వర్గం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తిరుపతి రూరల్ మండలం,

పెరుమాళ్లపల్లెకు చెందిన డాలర్స్ దివాకర్ రెడ్డి గతంలో ప్రజారాజ్యం పార్టీలో పని చేశారు. ఆ తర్వాత పార్టీలకు దూరంగా ఉంటూ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో అధిక ఓట్లు ఉన్న రెడ్డి సామాజిక వర్గంలో మంచి పట్టున్న నేతగా ఎదిగారు. ఇందులో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా డాలర్స్ దివాకర్ రెడ్డి చేరికతో చంద్రగిరి నియోజక వర్గం లో టీడీపీ మరింత బలపడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆయనతో పాటు చంద్రగిరి నియోజకవర్గం కు చెందిన వైసీపీ నేతలు చిన్ని, దుర్వాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ సోదరుడు ఢిల్లీ, బాల శంకర్, చంద్ర, గాదెంకి గురుమూర్తి, ప్రవీణ్ రెడ్డి, మధు, రంజిత రెడ్డి, వెంకటేష్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి తదితరులు పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పులివర్తి నాని ని భారీ మెజారిటీతో గెలుపుకు కృషి చేయాలని చంద్రబాబు నాయుడు కోరారు.

# మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకం.

- అందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలి.
- టీడీపీ యువనేత “పులివర్తి వినీల్.

తిరుపతి జిల్లా,చంద్రగిరి,ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం చంద్రగిరి, దామినేడు, పుదిపట్లలో ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం



సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి వినీల్ ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపారు.

అనంతరం పులివర్తి వినీల్ మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నాయకులు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి) ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ అధికార ప్రతి నిది జితేందర్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులలో పాల్గొన్నారు. శివాజీ నగర్ లోని మున్సిపల్ కౌన్స్ లర్ అమిరొద్దీన్, ఉర్దూ పత్రిక సీనియర్ విలేకరి అయిన ముజాహిద్ సిద్ధికి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి జితేందర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి , డిసిసిబి మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ మున్సిపల్ కౌన్సిలర్ సలీం, కాంగ్రెస్ యువ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, ధన్వాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు నరహరి ముదిరాజ్ లతో పాటు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్.



ఖానాపురం ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి ): మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఎలాంటి మతకల్లోహాలు లేకుండా ఒకరి ఆచార సంప్రదాయాలను మరొకరు గౌరవిస్తూ ఎల్లప్పుడూ ఇలాగే ప్రతి పండుగను జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పసునూరి (పులి) వెంకన్న కాంగ్రెస్ నాయకుడు ఎస్కే పాషా మండల ప్రజలకు గ్రామ ప్రజలకు హిందువులకు ముస్లిములకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు అలై బలై చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

## మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి నర్సింగరావు







కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్ట వద్ద గల ఈద్గా దగ్గర రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వేణుగోపాల్ సంఘ లింగం ఎంబెరీ సత్యనారాయణ పసుల కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని జీతేపీర్ దర్గాలో రంజాన్ పండగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ దర్గాను సందర్శించారు. దర్గాలో పూలు, చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస వెంకటేష్, అర్కాల అనంత స్వామి, నిజాంపేట్ కో-అప్షన్ సభ్యులు సలీం, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్, నాయకులు తిరుమలేశ్, కొసరు రవి, మోర హరీష్, స్థానిక నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ లో భారతీయ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు గురువారం.బీసీ సంఘం నాయకులు సముద్రల తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ లకు అతీతంగా నాయకులు మహాదేవపూర్ మండలకేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కులవ్యవస్తకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ స్థాపించి, తన భార్య సావిత్రీ బాయి పూలేతో ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలను అవరోదించిన మహనీయులు పూలే దంపతులు అని వక్తలుకొని ఆడారు భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ రావాలని ఆకాంక్షించిన తొలి



సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావు దక్కింది అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోట రాజబాపు,మతిన్ ఖాన్, శ్రీపతి బాపు, రాణి భాయ్, గుడాల అరుణ,శ్రీనివాస్ రెడ్డి,గుజ్జేటి శ్రీనివాస,వరప్రసాద్, ఆకుల శ్రీధర్, మల్లారెడ్డి, శంకర్,లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతి రావ్ పూలే కు ఘన నివాళులు అర్పించిన జెడ్పి చైర్మన్ సరిత



గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణంలోని క్రిష్ణవేణి చౌక్ వద్ద గల జ్యోతి రావ్ పూలే విగ్రహానికి అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సత్యశోధక సమాజ స్థాపకుడు, బలహీన వర్గాల ఆశజ్యోతి, గులాబ్ గిరి రచయిత, స్త్రీ అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, సంఘ సంస్కర్త శ్రీ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా నివాళులు జరుపు కావడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి పూలే అడుగుజాడల్లో నడచి సేవ చేసే అవకాశం కలగపించిన ఆయన జ్ఞాపకార్థంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ సరిత అందుబాటులో ఉంటూ ప్రతి సోమవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు జయంతి వేడుకలో ప్రజలకు సందేశం ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున వారధిగా నిలిచి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికై ప్రజాదర్బార్ ఏర్పాటు చేసినట్లు సరిత సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మధు సూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు కాంట్రాక్టర్ కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు ఇసాక్,, డిటిడిసి నర్సింహులు,, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, 35 వార్డు మైనార్టీ ఇన్చార్జి శమీ, 35 వార్డు ఇన్చార్జి కుంటల రవి, ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్, నరహరి గౌడ్, పూడూర్ కృష్ణ, నాగేంద్ర యాదవ్, కొటేష్,, నాగరాజు, శ్రీమన్నారాయణ, బొట్టు సుధాకర్, తుమ్మల నర్సింహులు, మాల మహానాడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) సామాజిక సంఘ సంస్కర్త బడుగుల వెలుగు రేఖ మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో గల మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మెట్ పల్లి మున్సిపల్ ఛైర్పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు కౌన్సిలర్



ఓజ్జల బుచ్చిరెడ్డి జక్కం బాబు గాజా రాజారెడ్డి తోకల రాజేశ్వర్ రాంబాబు అంజయ్య చిన్నయ్య నర్సయ్య శేఖర్ నేమురి లక్ష్మణ్ లింగంపల్లి సంజీవ్ రమేష్ పెద్ద భూమయ్య శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే

## ఘనంగా 198వ జయంతి



వెల్దండ ఏప్రిల్ 11(వూ ద యం ప్రతినిధి) సాంఘిక సంస్కర్త జీవితాంతం వెనుకబడిన కులాల కోసం వారిలో విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి కృషి చేసిన గొప్ప మహానుభావుడు ఏకకాలంలో బహుముఖ పోరాటాలు నిర్వహించిన ప్రజ్ఞాశాలి జ్యోతిబాపూలే మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి ఆయన సేవలను కొనియాడారు.గురువారం నాడు మండల కేంద్రంలో జ్యోతిబాపూలే 19వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్ రెడ్డి ఎర్ర శీను ముదిరాజ్,, కృష్ణ ముదిరాజ్, వెంకటయ్య గౌడ్ మట్ట కృష్ణయ్య,, శేఖర్ ముదిరాజ్, బాలరాజ్, బాలకృష్ణ, తో పాటు పలువురు పాల్గొన్నారు

# వరల్డ్ వైడ్ ఆంగ్లకన్ చర్చి'కోసం బిషప్ లు పాటుపడాలి

**సమాజాభివృద్ధి, దేశాభివృద్ధికి బిషప్ ల తోడ్పారు అవసరం**
**ప్రైమేట్ ఆర్చ్ బిషప్ ఫర్ సదరన్ ఆసియా సంస్థ అధినేత డా.సి.విజయ్ మోహన్ రావు పిలుపు**
**విజయవంతంగా ముగిసిన ఇంటర్నేషనల్ ఎక్యుమినికల్ హౌస్ ఆఫ్ బిషప్ కాన్ఫరెన్స్**





విజయనగరం ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లా ఎస్.కోటలో ఇంటర్నేషనల్ ఎక్యుమినికల్ హౌస్ ఆఫ్ బిషప్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌తెలుగు రాష్ట్రాల నుండి 40 మంది బిషప్‌లు, డిప్యూటీ మోడరేటర్లు మరియు ఆర్చ్ బిషప్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రైమేట్ ఆర్చ్ బిషప్ ఫర్ సదరన్ ఆసియా సంస్థ అధినేత డా.సి.విజయ్ మోహన్ రావు ప్రపంచవ్యాప్త ఆంగ్లికన్ చర్చి గురించి మాట్లాడుతూ, ఈ సంస్థ 1549లో స్థాపించబడిందని, మరియు ఆర్థడాక్స్ చర్చి నుండి బయటకు వచ్చి 1921 సంవత్సరంలో WAC గా స్థాపించబడిందని తెలిపారు. ఇందుకు ఆర్చ్ బిషప్ సెయింట్ పీటర్స్ పాట్రియార్క్‌గా చాలా కృషి చేశారు.. ఆయనతో పాటు. చాలా మంది నాయకత్వం వహించారన్నారు. 2017 సంవత్సరంలో WAC క్రిస్టోఫర్ లవంగా ట్రూసిబ్రా, ఉగాండా, అనేక అభివృద్ధి సంఘాల నుండి పితృస్వామ్య నియమితులయ్యారు. ఈ సమావేశంలో ఆర్చ్ బిషప్. బిషప్‌లకు పాట్రియార్క్ డాక్టర్ క్రిస్టోఫర్ లవంగా ట్రుసిబ్రా శుభాకాంక్షలు తెలుపడామీ కాకుండా దిశానిర్దేశం చేశారు. WAC సంస్థ ద్వారా 2017 నుండి దక్షిణాసియాకు సేవలందిస్తున్న సీనియర్ ప్రైమేట్ ఆర్చ్ బిషప్ డాక్టర్ చి.విజయ్ మోహన్ రావు. జాన్, యుఎస్ఏ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న %ఔూజ% అని మరియు బిషప్‌లను అభినందించారు. ఈ సమావేశంలో బిషప్‌లందరూ మాట్లాడారు.ముఖ్యంగా, ఈ సమావేశం సీనియర్ డిప్యూటీ మోడరేటర్ %�)% సైనాడ్ అధ్యక్షుడు బిషప్.డా.దేవప్రసాద్ నేతృత్వంలో జరిగింది. విజయనగరం బిషప్‌లు, బెంజమిన్, శరత్ కుమార్, విజయ్ డేనియల్, ప్రసాద రావు, అద్భుతంగా చేయగలిగారు. దక్షిణాఫ్రికా దేశాలకు ఆర్థికంగా సహాయం చేయడానికి మరియు దక్షిణాఫ్రికా దేశాలకు సహాయం చేయడానికి అందరూ అంగీకరించారు. బిషప్. డాక్టర్ మహేష్ పాల్, పీటర్ నాయక్, టైటస్ నిర్మల కుమార్, వీర్లభాస్కర్ అందరూ మాట్లాడారు. సైనాడ్ సెక్రటరీ బిషప్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అందరూ కలిసి సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. డా. ప్రకాశరావు మరియు బిషప్ డా. ఎం.ఎస్.దయానంద్ మాట్లాడారు. ఈ సమావేశంలో, ప్రైమేట్ ఆర్చ్ బిషప్ దక్షిణాసియా డా. సి.హెచ్. విజయ మోహన్ రావు ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లికన్ చర్చి, భారతదేశంలో %ఔూజ% విస్తరణ గురించి పునాది రాళ్లను ఆవిష్కరించారు. మరియు దక్షిణాసియాలో %ఖుఎ% విస్తరణ గురించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు...

# ప్రజల గుండెల్లో సుస్థిర స్తానం పొందిన జెడ్పిటిసి

## స్థానిక సంస్థల్లో ఓటమి ఎరుగని నేత



బెల్లంపల్లి, ఎప్రిల్11 (వుదయం ప్రతినిధి) తాండూర్ జెడ్పిటిసి సాలిగాం బానయ్య గత 40 సంవత్సరాలుగా పార్టీ, నామినేట్ పదవుల్లో ప్రజా ప్రతినిధిగా ఎన్నో కీలక పదవులలో రాజకీయాల్లో రాణిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్తానం పొందిన నేత తాండూర్ మండల జెడ్పిటిసి సాలిగాం బానయ్య పై ప్రత్యేక కథనం.

1982లో టిడిపిలో కార్యకర్తగా మొదలైన బాణయ్య ప్రస్థానం అంచలంచెలుగా ఎదుగుతూ 1995లో ఎంపీటీసీ తో పాటు ఇంచార్జ్ మండల అధ్యక్షులుగా కొనసాగారు. 2001లో మేజర్ గ్రామపంచాయతీ తాండూర్ సర్పంచ్ గా, 2006లో జడ్పిటిసి గా, 2015లో ఎంపీటీసీగా, 2019లో జడ్పిటిసి గా ఇలా ఎలక్షన్ ఏదైనా సరే ఓటమి ఎరుగని నాయకునిగా ఎదుగుతున్నారు

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లో టిడిపి హయాంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ గా, ఆత్మ చైర్మన్గా రెండుసార్లు ఎన్నికయ్యారు. టీబీజీకేఎస్ సింగరేణి ఎన్నికల్లో మొదటి సారి బెల్లంపల్లి డివిజన్లో గెలుపునకు కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం వైస్ ప్రెసిడెంట్ గా, మంచిర్యాల జిల్లా జడ్పిటిసి ఫోరం ప్రెసిడెంట్గా, వివిధ కార్మిక సంఘాలు ఆటో , ట్రాక్టర్, ఫోటోగ్రాఫర్స్ తో పాటు పలు యూనియన్ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఇప్పటికి ప్రతి గ్రామ పంచాయితీ లో సర్పాచులను ఎంపిటిసి ల గెలువులో కీలకంగా వ్యవరిస్తారు. దానికి కారణం పార్టీ ఏదైనా మండలంలో తనకంటూ ప్రత్యేక ఓటు బ్యాంకు ఉండడమే ప్రతి గ్రామంలో ప్రజలను పెర్లు పెట్టి పిలిచేంతా పరిచయాలు ఉన్నాయి. మండలంలోని ఎవరైనా అనారోగ్యంతో లేదా ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పిస్తారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే సిద్దాంతంతో ఏ పార్టీలో ఉన్న ఏ పదవిలో ఉన్న ప్రజల ఎజెండానే తన ఏ జెండాగా

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పని చేస్తారని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



మర్రిగూడ, ఏప్రిల్ 11, (వుదయం ప్రతినిధి): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండలంలోని దామెర భీమనపల్లిలో ఘనంగా నిర్వహించారు. యువజన నాయకుడు అంబల్ల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారునిగా, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త గా మహాత్మాజ్యోతి రావు పూలే ఈ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి సత్తయ్య గౌడ్, కొండూరు శేఖర్ గుప్త, కర్నాటి కృష్ణయ్య గౌడ్, గ్రామ యువకులు మెట్టు శ్రీకాంత్, షేక్ సలీం, బెల్లంకొండ నాగరాజు, కాశిం బి, మోహన్ రెడ్డి, శ్రీను, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు.

**ఈద్గాలో ప్రత్యేక నమాజ్.**







ఖానాపురం ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోనిముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాలోని ప్రత్యేక నమాజు తదితర కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరికి ఒకరు అలై బలై చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకుంటున్నామని తెలుపుతూ, ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులకు అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా, కార్యదర్శి ఎండి కాజాపాషా, సభ్యులు ఎండి అంకుస్, ఎండి ఉస్మాన్, ఎండి హైమద్, ఎస్కే జానిమియా, ఎండి యాకూబ్, ఎస్ కే ఈసుబుమియ, ఎస్ కే నజీర్, ఎండి గులాం బాబా, ఎస్ కే గులాం, ఎస్కే గాలి, ఎస్కే మున్నీరు, ఎస్.కె నూర్ మహమ్మద్, ఎస్.కె మున్ని తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్







హైదరాబాద్,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): రంజాన్ శుభ కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

గురువారం రోజు ములుగు జిల్లా కేంద్రములో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లకు శుభ కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.

క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని మంత్రి వర్యులు సీతక్క అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు

# పక్షుల కు దాహం తీర్చుతున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మంగపేట





మంగపేట, ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): మండలంలోని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు పక్షులకు దాహం తీర్చడం కోసం మట్టి చిప్పలను ఏర్పాటు చేశారు ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో పక్షులకు నీళ్లు దొరకకపోవడం వల్ల చాలా పక్షులు చనిపోతున్నాయి వాటి పరిస్థితి గమనించిన ట్రస్ట్ వారు ఈ విధంగా మట్టి చిప్పలు ఏర్పాటు చేసి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మరియు ఎమ్మార్వో ఆఫీస్ ఫారెస్ట్ ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ లలో మరియు వివిధ ప్లేస్ లల్లో వీటిని అమర్చారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవలను చూస్తున్న మంగపేట మండల ప్రజలు మరియు అధికారులు శభాష్ అంటున్నారు ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గారు మాట్లాడుతూ మీకు తోచిన విధానం పక్షులకు నీళ్లు మరియు ఏదైనా చిరు ధాన్యాలను ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధికారులు ఎమ్మార్వో గారు డి టి గారు మంగపేట ఎస్ఐ గారు మరియు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఫారెస్ట్ ఆఫీస్ సిబ్బంది మరియు లిట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గారు ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ గారు ట్రస్ట్ గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా గారు

ఉపాధ్యక్షులు పుల్లం శెట్టి అజయ్ కస్పా ముకుందం కార్యదర్శి ఆత్మకూరి సతీష్ కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి సూర్య రోహిత్ దిలీప్ మరియు మిగతా సభ్యులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు..



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గురువారం మండల బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పూల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ పూలే పొడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడన్నారు మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడన్నారు సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధార పోసిన మహాత్ముడు అన్నారు ఆయన ఆలోచనలను లక్షలాదిమందికి శక్తినిస్తాయన్నారు వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో దోప్పల జలంధర్ కాశివత్తుల లక్ష్మీరాజం లింగారావు గాంధారి శ్రీనివాస్ బొంగు సత్యనారాయణ గౌడ్, అనంతరెడ్డి నారాయణ గౌడ్ నర్సయ్య నవీన్ వెలిచాల మధు తెడ్డు శేఖర్ దివ్వి రాజు న్యావనంది శ్రీనివాస్ తిరుపతి గౌడ్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# నేటి యువత జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడవాలి

**బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పిలుపు**



జడ్చర్ల ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పూల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవిద్య అజ్ఞానానికి, కుల వైశ్యమ్యాలే కారణమని గ్రహించిన పూలే, శూద్రవాడల్లో పాఠశాల ల ఏర్పాటు కోసం అవిరళ కృషి చేసి1848లో పూణే లో తొలి పాఠశాలఏర్పాటు చేసి, అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతి వెలిగించిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. సామజిక సమానత్వం, సమరత కోసం కృషి చేసినమహాత్మా జ్యోతి బా పూలే ఆలోచనలను ఆచరిస్తూ ఆయన ఆశయాలను సాధించడమే మనము ఆయనకిచ్చే నిజమైన నివాళి, నేటి యువత ఆయన అడుగుజాడల్లో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,కిషోర్ కుమార్,మల్లేష్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి,రామస్వామి మేస్త్రి,రవికుమార్, కొండల్ యాదవ్,రామస్వామి, యాదయ్య, కుర్మూర్తి,

రాజు,పవన్ కళ్యాణ్, దశరథం,నారాయణ,పరమేష్,అశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## స్థానిక పోలీస్ స్టేషన్లో న్యాయం జరగక పోతే నా వద్దకు రండి న్యాయం చేస్తా

### బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐ పి ఎస్.



ములుగు ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): స్థానిక పోలీస్ స్టేషన్లో న్యాయం జరగని కొందరు బాధితులు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్ గారిని పోలీస్ కార్యాలయంలో కలిసి తమ ఫిర్యాదులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ములుగు జిల్లా ప్రజలకు తెలియచేస్తూ - స్థానిక పోలీస్ స్టేషన్లో తమ ఫిర్యాదులను ఎవరైనా పట్టించుకోకపోయినా తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోకపోయినా తన వద్దకు నిర్భయంగా రావచ్చునని వారి ఫిర్యాదులో నిజం ఉంటే తప్పక వారికి న్యాయం చేకూరుస్తానని తెలియజేశారు.

## కుల రహిత సమాజమే పూలేకు ఘన నివాళి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) కుల రహిత సమాజం కోసం మహాత్మా జోతిరావు రావు పూలే కృషి చేశారని విద్య ద్వారానే సమాజం మార్పు జరుగుతుందని గ్రహించిన ఆయన విద్యాభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కవి కల్వకోల్ మద్దిలేటి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి కవులు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ నేడు.. మహాత్మా జ్యోతిరావు ఫూలే సామాజికవేత్తగా.. సమసమాజస్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహానీయుడని... కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన కవి రచయిత ధీశాలి పూలే అని అన్నారు. సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల వారికి పాఠశాలలు, మహిళా విద్యా కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి వితంతువుల పునర్వివాహానికి కృషిచేసాడు. సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటమై సమతా సామాజిక న్యాయమే ఊపిరిగా బహుజన శ్వాసై విప్లవించిన సామాజిక సంస్కర్త మహనీయుడు పూలే అని బానిసత్వ నిర్మూలనకై గులాంగిరి కావ్యాన్ని రాసి చైతన్యం చేశారని మహాత్మ పూలే మనకు నిత్య స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య వేదిక గౌరవ అధ్యక్షుడు కందికొండ మోహన్, వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచ్చర్ల దినకర్, కల్వకోలు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## ముధోల్ ప్రత్యేక అధికారి నీ చిరునామా ఎక్కడ? చిక్కడు దొరకడు ఆ అధికారి

### మేజర్ గ్రామపంచాయతీలో పట్టిపీడిస్తున్న సమస్యలు
### ముధోల్ లో పేరుకే మిషన్ భగీరథ
### ప్రత్యేక అధికారి అందుబాటులో ఉంటే సమస్యలు ఉత్పన్నం కావు
### మరోవైపు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వర్ణనాతీత



ముధోల్, ఏప్రిల్11 (వుదయం ప్రతినిధి) ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ అందులో 18 వార్డులు 18 వేల జనాభా గల ముధోల్ ప్రస్తుత నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నిర్వాకం. పేరుకే ప్రత్యేక అధికారి, అందుబాటులో ఉండరు, అందనంత దూరంలో ఉంటాడు. చిరునామా ఎక్కడ అని అడిగితే చెప్పడు. ఆ అధికారి చందూలాల్ నాయక్. మేజర్ గ్రామపంచాయతీ లో సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. సమస్యల్ని పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మండల సర్వసభ్య సమావేశంలో ఎంత మొత్తుకున్నా స్పందించని అధికారులు. ప్రస్తుతం తాగు నీటి సమస్య అధికంగా ఉంది. పరిశుభ్రతకు కరువైంది ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన ప్రత్యేక అధికారి కానరాడు. అపరిశుభ్రతతో దోమలు, మరోవైపు దుర్గంధం సర్పంచుల కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకువచ్చింది ఆ ప్రత్యేక అధికారుల తీరు చూస్తే ఇలా ఉంది. మరి మేము ఎవరికి చెప్పుకోవాలి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ వచ్చేది వేసవికాలం సమీపిస్తున్న భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ముందు చూపుతో అధికారులను అప్రమత్తం చేసిన ప్రయోజనం శూన్యం. అధికారులకు, జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజావాణిలో, ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు. ముధోల్ లో మిషన్ భగీరథ పథకం ఒక వార్డులో నీళ్లు వస్తే ఇంకో వార్డులో నీళ్లు రావు మరికొన్ని వాడల్లో పైపులైను వేశారు నీళ్లు ఇవ్వడం మరిచారు. కొన్ని పనులు పెండింగ్లో ఉన్నాయి. ముధోల్లో మంచినీటి సరఫరా అధ్వానంగా ఉంది. మంచినీటి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసిన ఆ ప్రత్యేక అధికారి ఏం చేస్తున్నట్లు తెలియదు, ఇప్పటికైనా పంచాయతీ %ఢ% మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రలేచి ప్రజలు పడుతున్న అవస్థల్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేసి నీరు సరఫరాలేని వార్డు గుర్తించి వెంటనే ముధోల్ లో ప్రతి ఇంటింటికి నీటి సరఫరా అందే విధంగా ప్రత్యేక అధికారి చందూలాల్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పట్టించుకోని విద్యుత్ అధికారులు**

ముధోల్ మండల కేంద్రంలోని పలు వాడల్లో నీళ్లు ఉన్నా విద్యుత్ కొరత పట్టిపీడిస్తోంది పర్యవేక్షణ కరువై నిద్రమత్తులో విద్యుత్ అధికారులు ఉన్నారు. ముధోల్ లోని పలు వార్డులో విద్యుత్ స్తంభాల కరెంటు తీగలు మరీ కిందిగా వేలాడుతున్నా విద్యుత్ అధికారి శ్రీకాంత్ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆకస్మాత్తుగా విద్యుత్ తీగలు తాకితే ఎవరు బాధ్యులు సంబంధిత విద్యుత్ అధికారులు పలు వార్డ్ లో పర్యవేక్షించి విద్యుత్ స్తంభాలు తీరు వాటికున్న వైర్లు వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. విద్యుత్ తీగలు సరిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, ముధోల్లోని మహాలక్ష్మి వీధిలో గల ఎస్సీ కాలనీలో దర్శనమిస్తున్నాయి అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధువులచే వైభవంగా ఘన గౌరీ పూజలు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి)జిల్లాకేంద్రంలోని సరాఫ్ బజార్ శ్రీ బాలాజీ మందిర్ లో 16రోజుల పాటుగా లోక కల్యాణా ర్థం సుఖశాంతులతో దేశం సుభిక్షంగా ఉండాలని మహేశ్వరి సమాజ్ నూతన వధువుల చే, గణ గౌర్ నిర్వహించారు. అంతకుముందు మహిళలచే భజన సంకీర్తన లతో గౌరి మాత ఉత్సవ మూర్తుల విగ్రహాలు శోభయాత్ర నిర్వహించారు. ప్రత్యేక పూజలతోపాటు మహా మంగళ హారతి, 108 రకాల మిఠాయిలతో నైవేద్యం,అన్నప్రాసద వితరణ నిర్వహించారు. ఈకార్య క్రమంలో మహేశ్వరీ సమాజం మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిరావ్ ఫూలే



ముధోల్, ఏప్రిల్11 (వుదయం ప్రతినిధి) సామాజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని సేవ చేశారని ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షులు హేమ్లే ప్రసంజీత్ అన్నారు. భైంసాలోని రాహుల్ నగర్ మైత్రేయ బుద్ధ విహార్ లో గురువారం రోజున బిఎస్ఐ భైంసా శాఖ ఆధ్వర్యంలో మహనీయుడు నిత్యస్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ.. భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు అంటే దాని కారణం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన చేసిన త్యాగఫలం అని పూలే సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరికి విద్య అవసరం అని ఎలుగెత్తి చాటిన మహాత్ముడు పూలే అని అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలిగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయి పూలేని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అని కొనియాడారు. సామాజిక తత్వవేత్త,సంఘసంస్కర్త, యుగపురుషుడు అయిన జ్యోతిరావు గోవిందరావ్ పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని ఓ వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. ఏడాదిలోపే తల్లి మరణించింది. తండ్రి గోవిందరావు కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించేవారు. కాలక్రమేణా భారతదేశంలో పీష్వా పరిపాలన ప్రారంభం అయింది.

గోవిందరావు కూరగాయల వ్యాపారం మానేసి పూల వ్యాపారం మొదలు పెట్టారు. అందుకే వారి ఇంటి పేరు పూలేగా మారింది. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూలేను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే, ఏక్ నాథ్ బిరదే, రాహుల్ జోందలే , పరుశురాం వాగ్మారే, దత్తరాం షానే , గణేష్ హేమ్లే,గౌతమ్ వాగ్మారే, కదం బుద్ద రతన్ ,బౌద్ధ ఉపాసిక, ఉపాసకులు మరియు మాజీ శ్రామినర్, బౌద్ధాచార్యులు, కేంద్రీయ శిక్షకులు, బౌద్ధ దమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో సిపిఐఎంఎల్ నాయకులు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి) ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ వేడుకలలో నారాయణపేట సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సాదిక్ నివాసంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంత అనంతరం వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ నాయకులు కాశీనాథ్, కించి నారాయణ, సాదిక్ లతోపాటు సిపిఐఎంఎల్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ లో ఘనంగా జ్యోతిరావు పూలే 119వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): జ్యోతిరావు పూలే 119వ జయంతి సందర్భంగా మోటకొండూర్ మండల కేంద్రంలో యువజన సంఘం అధ్వర్యంలో ఆ మహనీయుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో యువజనసంఘం నాయకులు వంగాల మల్లేష్ గౌడ్, సురపంగ శ్రీనివాస్, జివిలకపల్లి వెంకటేష్, భూమండ్ల అశోక్, దయ్యాల పాండు, కాంబోజు నాగరాజు, దేవరకొండ రవి, కీర్తి విజయ్ కుమార్, మర్రికుక్కల గణేష్, మానేగల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చేతికందిన మొక్కజొన్న దగ్ధం



చెన్నరావుపెట ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన భూక్య శంకర్, ఒక ఎకరం , భూక్య ఈర్య, ఎకరం నర, ఆరోగ్యం, ఒక ఎకరం,ప్రమాదవశాత్తు, మొత్తం మూడున్నర ఎకరాలు మొక్కజొన్న పంట కాలి బూడిదైంది. ఒక రైతు తన చేనులోకి మొక్కజొన్న కొయ్యలకు గురువారం నిప్పు పెట్టాడు. ఆ మంటలు వ్యాపించి కోసి కుప్పలు చేసిన మొక్కజొన్న పంటలకు వ్యాపించి కాలి బూడిద అయ్యింది. సుమారు రూ. 3లక్షల నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు

## శక్తివందన్ అభ్యన్ కార్యక్రమం

జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) శక్తివందన్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం వీరాపూర్ రామోజీపేట గ్రామాలలో మహిళలు గ్రామస్తులతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాల గురించి వివరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షులు అన్నవేని వేణు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి ఎంపీటీసీ ఆకుల మహేష్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి బూతు అధ్యక్షులు మాదా రాజేశం బోయిని నరేందర్ ఎనుగంటి నాగరాజు గంగారెడ్డి ఆనంద్ దిండిగాల రాజేష్ మేక్కొండ రామ్ రెడ్డి కంటే భూమేష్ ఇతర నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): ప్రజా భూమి,చంద్రగిరి, ఏప్రిల్ 11: చంద్రగిరి బస్టాండ్ టవర్ క్లాక్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే197వ జయంతి ని జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, టెంకాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకట ముని మాట్లాడుతూ "జ్యోతిరావు పూలే" భారతీయ సామాజిక సంస్కర్త. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. వెనుకబడిన కులాల ప్రజలకు సమాన హక్కులనుపొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటుచేశారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే తో కలసి దేశంలో మొదటి సారిగా మహిళా విద్యకు మార్గదర్శకాలు రూపొందించి మహిళలకు మరియు వెనుకబడిన కుల ప్రజలకువిద్యను అందించారు. బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు. అందరికి విద్య యొక్క ఆవశ్యకతను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి రాగూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లో సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11నజన్మించారు. మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచించారు. గులాం గిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కనవి మహాత్మ పూలే ముఖ్య రచనలు. కుల వివక్ష పైపోరాడారు. బడుగు బలహీన వర్గాలపై అగ్రకులాలు ఆధిపత్యాన్ని వ్యతిరేకించారు. సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిభాయి ని పాఠశాలకు పంపారు. 1848 ఆగస్టులో బాలికలకు మొదటి పాఠశాల స్థాపించారు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరాని వారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్ పూలే తన భార్య సావిత్రి భాయి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశారు. 1851–52లో మరో రెండు పాఠశాలలు స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించారు. డాక్యుమెంట్ రైటర్ ముని కేశవులు మాట్లాడుతూ పూలేకి కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన ఉంది. మద్యపానాన్ని వ్యతిరేకించి ప్రభుత్వానికి లేఖలు వ్రాసారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించాడు. నరేష్ కుమార్ నాయుడు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించారు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించి అంటరానితనంపై ఉద్యమించారు. కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. దీనబంధు' వారపత్రిక ద్వారా రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవారు. డిష్ గోపి మాట్లాడుతూసామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. గోపాల్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి పూలేకి 'మహాత్మ' బిరుదు ఇచ్చారనిమహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశారన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే మండల ఆశయ సాధన సమితి కమిటీ అధ్యక్షులు వెంకట ముని, ప్రధాన కార్యదర్శి రాగూరు చంద్రశేఖర్, తిలక్ యాదవ్,డాక్యుమెంట్ రైటర్ కేశవులు, ఎస్. రామ్మూర్తి, నరేష్ కుమార్ నాయుడు, డిష్ గోపి, గోపాల్, సత్య, దామోదర్ నాయుడు, నారాయణ, వాసు ,బాలసుబ్రమణ్యం ఆచారి, కే. శంకర్, వి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

పటాన్‌చెరు,,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన రంజాన్ వేడుకల్లో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ్ బలయ్ చేశారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సేవలు చిరస్మిరణీయం

## గౌతమ్ కుమార్ రెడ్డి

లక్షెట్టిపేట ఏప్రిల్ 11( వుదయం విలేఖరి):– మహాత్మ జ్యోతిబాపూలే విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి లక్షెటిపేట దండేపల్లి మండలాల యుటిఎఫ్ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఇంగ్లీష్ వారి పరిపాలనలో బాలికలకు చదువు ఉండేది కాదని వారు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో జ్యోతిబాపూలే ఎన్నో కష్టాలను ఎదుర్కొని స్త్రీలకు విద్యనిర్పాలనే తపనతో ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి ఆమె ద్వారా స్త్రీలకు అందరికీ విద్య నేర్పించిన మహనీయుడు



అన్నారు. ఇంగ్లీష్ వారి కాలంలో దంపతులను ఎన్ని కష్టాలు పెట్టిన కూడా వెనక్కి తగ్గగా సేవలందించిన మహనీయుడు అన్నారు. నేటి సమాజంలో స్త్రీలు చదువుకొని అన్ని రంగాల్లో ముందున్నారంటే వారి సేవే నిదర్శనం అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం కూడా ఆయన గొప్పతనాన్ని గుర్తించి నేడు కళాశాలలకు పాఠశాలలకు ఆయన పేరు పెట్టడం ఆయన గొప్పతనాన్ని నిదర్శనం అన్నారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పలువురు విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే విద్యా రంగానికి చేసిన సేవలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట దండేపల్లి మండలాల యూటీఎఫ్ నాయకులు జీ నర్సయ్య, కె రాజమౌళి చంద్రమౌళి, బి శ్రీనివాస్ మల్లేష్, తులసిపతి, తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు అరుణ జ్యోతి, ప్రసన్నకుమార్ పి ఈ టి కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న జాన్సన్ నాయక్

జన్నారం,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఫజల్ ఖాన్ స్వగృహంలో రంజాన్ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం రోజున మధ్యాహ్నం ఫజల్ ఖాన్ స్వగృహానికి విచ్చేసిన జాన్సన్ నాయక్ ముందుగా ఆయనకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అలాయి బలాయి చేసుకున్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్,కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీ,నాయకులు సిటిమల భరత్,నరసింహులు,రాజేష్ యాదవ్,టీ.రాజేశ్వర్, కొండపల్లి మహేష్,జి.మహేష్,జంగం రవి,టీ. రాజేశ్వర్,యశోద భాస్కర్,పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.



# నల్లకుంట అంబర్పేట్ శతాబ్ది భవనం లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

హైదరాబాద్,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ నల్లకుంట అంబర్పేట్ శతాబ్ది భవనం లో శివసేన పార్టీ ఆద్వర్యం లో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి నేతలు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో న్యూ ఇండియా పార్టీ ఉపాధ్యక్షులు మాదరబోయిన నర్సయ్య, శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంద్రపు సుధర్శన్ ,అధికార ప్రతినిధి గౌటే గణేష్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక లకడంపల్లి నర్సిములు, కొట్ర సంపత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బడుగుల బాలకృష్ణ,.వెంకటేష్,



రంగుల వేణు, అడ్వకేట్ పెంటం రాజేష్,పెంటం యాదగిరి, రెడ్డిపాక చిన్న, కొయ్యాడ రమేష్, సురేష్లి.బొమ్మ రాజు కృష్ణ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధనా కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ సామాజిక విముక్తి ప్రదాత ,అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసారు. ఆయన బాలికల కోనం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని యువతను కోరారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

## – మత పెద్దలతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు





రామకృష్ణపూర్ /ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) రామకృష్ణపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాత పోలీస్ స్టేషన్ వద్ద గల ఈద్గా లో ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి ముస్లిం సోదరులతో రంజాన్ వేడుకల్లో పాల్గొని ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న నుండి పెద్ద వరకు 40 రోజులు ఉపవాస దీక్షలు చేపట్టడం చాలా విశేషమని కొనియాడారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆ అల్లాని వేడుకుంటన్ననాని అన్నారు. అనంతరం జనతా సిటీ కేబుల్ ఎండి డాక్టర్ సలీం వసతి గృహానికి అతిథిగా చేరుకొని పండగ ఆతిథ్యాన్ని స్వీకరించారు.
ఎమ్మెల్యే వెంట పల్లె రాజు, గోపతి రాజయ్య, రఘునాథరెడ్డి,శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్ పలువురు నాయకులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

## ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక నమాజ్
## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు
## –నాగర్ కర్నూల్ లో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)ముస్లింలు ఈద్–ఉల్–ఫితర్ ను భక్తిశ్రద్ధల మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద ప్రత్యేక నమాజును గావించారు. ఈ సందర్భంగా జామీయా నిజామీయాకు చెందిన ఆలిం, జామియా మస్జిద్ ఖాతీబ్ హాఫీజ్ షాకీర్ సిద్దిఖీ , హాఫీజ్ మహబూబ్ అలీలు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లింలకు అల్లా భక్తులకు ప్రసాదించిన ఐదు అంశాలలో రోజా కూడా ప్రధానమైనది అన్నారు. రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు చేసిన వారు వివిధ కారణాలవల్ల దీక్షలో పాల్గొనని వారు స్వచ్ఛమైన మనసుతో రంజాన్ నెల ప్రాముఖ్యతను గుర్తించి నడిచినవారు అల్లా కృపకు పాత్రులు అవుతారన్నారు. నెల రోజులపాటు రంజాన్ మాసంలో మండుటెండలో కూడా చిన్న పెద్ద తేడా లేకుండా ఉపవాస దీక్షలు చేపట్టడం దేవుడు ఇచ్చిన శక్తిగా వారు అభివర్ణించారు. అల్లా కరుణ ఉన్నంతవరకు సమాజంలో మంచి ఉన్నంతవరకు ప్రపంచం సుఖశాంతులతో వర్ధిల్లుతుందన్నారు. ఈనెల ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లుగా వివరిస్తూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో అల్లాను స్మరించిన వారే ఆయన కృపకు పాత్రులు అవుతారని వారన్నారు. ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజును జామియా నిజామీయాకు చెందిన హాఫీజ్ అన్వరుల్ హక్ చదివించగా, జామె మస్జీద్ షాహీ ఇమామ్ అబ్దుల్ హక్ ఖుద్భా తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామియా మస్జిద్ అధ్యక్షుడు జైనులబొద్దిన్, వక్ఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ లు మాట్లాడుతూ రంజాన్ మాసంలో నాగర్ కర్నూల్ పట్టణ ప్రజలు సహకరించడం వల్ల అన్ని మస్జిద్లలో రంజాన్ ఏర్పాట్లు ఘనంగా జరిగాయి అన్నారు. రంజాన్ ఏర్పాట్లలో సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి ఈద్గా వద్దకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేశ్వర్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు వారు ముస్లింల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అనాదిగా ఈద్గా వద్ద ఏర్పాట్లు చేసి ముస్లింలకు సహకరించిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి లకు వక్ఫ్ కాంప్లెక్స్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
మున్సిపాలిటీ కి ప్రత్యేక అభినందనలు



నాగర్ కర్నూల్ ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పాట్లు చేసిన మునిసిపాలిటీ పాలకవర్గానికి, కమిషనర్, సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునే విధంగా పెండాల్స్ ఏర్పాటు చేయడం ఈద్గాకు పెయింటింగ్, మైక్ సెట్ ఇతర ఏర్పాట్లు ఘనంగా చేశారని కాంప్లెక్స్ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. –ముస్లింలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలునాగర్ కర్నూల్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచకుళ్ళ రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డి తమ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్క

## గెలుపు కోసం కృషి చేయాలి

ముధోల్, ఏప్రిల్11 (వుదయం ప్రతినిధి)ముధోల్ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్క గురువారం ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని మాజీ వార్డు వార్డు సభ్యులైన అజీజ్, ఖలీద్ పటేల్, అనీస్,గృహానికి వచ్చి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను చేపట్టి చివరి రోజు పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరు



సోదరి సోదరుమణులు జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎంపీ అభ్యర్థి అయిన తనను సైతం ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. అందరి ఆశీర్వాదమే తనకు వెంట ఉందని గుర్తించిన కాంగ్రెస్ తనకు టికెట్ కేటాయించి బరిలో నిలిచిందని అందుకు అందరి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ముధోల్ కాంగ్రెస్ నాయకులు కిషన్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు అట్టల్ దేవిదాస్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం. ఏ లతీఫ్,ప్రేంనాథ్ రెడ్డి,వెంకటేష్,వా హజ్,జమీల్,ఇబ్బు, దిగంబర్,మహేందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



లక్షెట్టిపేట ఏప్రిల్ 11:(వుదయం విలేకరి ): మండలంలోని రంగపేట అంబేద్కర్ వారసుల కాలనిలో మహాత్మా జ్యోతీరావు పూలె జయంతి ఘనంగా జరుకోవడం జరిగింది
లిమహాత్మా జ్యోతీరావ్ గోవింద్ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని సతారా గ్రామంలో ఒక మాలి కుటుంబంలో గోవిందరావు, చిన్నాభాయి దంపతులకు జన్మించాడు. వీరి వృత్తి ఆనాటి పీష్వా కుటుంబానికి పువ్వులు సరఫరా చేయడం. ఆ కాలం నాటి సమాజంలోని అసమానతలు, అవిద్య, అజ్ఞానాలకు కులవైషమ్యాలు కారణమని, ముఖ్యంగా ఆనాటి సమాజంలో స్త్రీ వెనుకబాటుతనానికి, అణచివేతకు విద్యా జ్ఞానం లేకపోవడం ప్రధాన కారణం అని గ్రహించి స్త్రీ విద్య కోసం కృషి చేశారు జ్యోతీరావు పూలే. సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి, అలాగే స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించడానికి ఎంతగానో కృషిసేశారు, ఈకార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్, కలమడుగు నర్సయ్యా, తోటపల్లి సతీష్, బోలిశెట్టి రవి,కలమడుగు సిసింద్రీ, మూడవత్ వెంకటేష్, కొదిజుత్తు స్వామి,చిప్పకూర్తి శ్రీవివాస్, మారం సతీష్, చొప్పదండి మనోహర్, పిల్లి నవీన్, బిరుదుల వెంకటేష్,దాసరి అర్జయ్యలి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

## ఈనెల 13న కల్వకుర్తిలో ప్రచారం ప్రారంభం పార్టీ ప్రచారం
## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): , నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, సంజీవ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్ తో కలిసి మాట్లాడారు ప్రచారం కల్వకుర్తి నియోజకవర్గం లో ఈ నెల 13 వ తేది న మల్లు రవి ప్రచారం చారకొండ మండలం జూపల్లి గ్రామంలో ప్రారంభమై ఇర్విన్ మాడుగుల కర్తాల్ తలకొండపల్లి,ఆమనగల్ వెల్దండ కల్వకుర్తి మండలాలలో ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. బిజెపి బీఆర్ఎస్ అభ్యర్థుల కన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ముందంజలో ఉంటారని అన్నారు. ఈ సమా వేశంలో నాయకులు రషీద్ ఎర్ర శ్రీను ముదిరాజ్ పుల్లయ్య మల్లేష్ కృష్ణ ముదిరాజ్ కార్డు రామ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు

జహీరాబాద్,,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి రంజాన్ శుభాకాంక్షలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కుల మతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అల్లా యొక్క దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని చెప్పారు.
ముస్లిం సోదరులు, సోదరీమణులు ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ఆందోల్, ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో రాత్రి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో పూజా కార్యక్రమాన్ని జరిపించారు. గురుస్వాములు అయ్యప్పని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం పడి వెలిగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొక్కొండ శ్రీశైలం, కోశాధికారి ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.



# సినిమా





## ఓజీ దర్శకుడితో నాని కొత్త మూవీ

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ - జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## సూర్య కంగువ రిలీజ్ అనౌన్స్‌మెంట్ అప్పుడేనా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న చిత్రం కంగువ శివ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. కాగా ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలో సందడి చేస్తుందనే దానిపై నెలకొన్న డైలామాకు చెక్ పెడుతూ.. ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఏప్రిల్ 14న విడుదల తేదీపై క్లారిటీ రాబోతుందట. అంతేకాదు కంగువ టీం ఆగస్టు 22, సెప్టెంబర్ 12 తేదీలను పరిశీలిస్తుందన్న వార్తలు వస్తున్నాయి. మరి వీటిలో ఏదో ఒక తేదీలోనే వస్తుందా..? లేదంటే కొత్త డేట్ ఏదైనా ఫిక్స్ చేస్తారా.. అనేదానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది. మేకర్స్ అద్భుతాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. మీ వ్యక్తిగత స్క్రీన్లను మంటపెట్టించేందుకు రాబోతుంది.. అంటూ లాంఛ్ చేసిన %ఖుఅస్త్రబఋ ుఋవతీ%లో సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకులకు చూపించబోతున్నారని గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో భయపెట్టించడం ఖాయమని టీజర్ చెబుతోంది. ఇప్పటికే కంగువ పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నాడు. మరోవైపు బాబీడియోల్ ఉధిరన్‌గా రక్తంతో ఉన్న చేయి థ్రిల్లింగ్ లుక్‌లో కనిపిస్తూ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాడు. ఈ చిత్రంలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా సందడి చేయనుంది. సూర్య కెరీర్‌లో అదిరిపోయే ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## అందుకే ఆ పని చేశాను తాప్సి!



ఇండియా వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకున్న నటి మనులలో ఒకరు అయినటువంటి తాప్సి రహస్యంగా తన ప్రియుడిని పెళ్లి చేసుకుంది అని ఓ వార్త వైరల్ అయిన విషయం మనకు తెలిసిందే. అందుకు సంబంధించి అనేక వార్తలు వైరల్ అవుతున్న ఈమె మాత్రం వాటిపై పెద్దగా స్పందించలేదు. ఇక తాజాగా తాప్సి తన పెళ్లి గురించి కొన్ని విషయాలను చెప్పుకొచ్చింది. నా పెళ్లి ని ప్రైవేట్ గా చేసుకోవాలనుకున్న కానీ రహస్యంగా కాదు. నా వైవాహిక జీవితాన్ని పబ్లిక్ లో పెట్టడం నాకు ఇష్టం లేదు. అందుకే నా పెళ్లి ఫోటోలు మరియు వీడియోలు సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేయలేదు అని తన రహస్య పెళ్లి గురించి ఈ బ్యూటీ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ఇది ఇలా ఉంటే ఈమె కొంత కాలం నుండి బ్యాట్మెంటన్ ప్లేయర్ మదియాస్ తో ప్రేమలో ఉంది. వీరిద్దరూ ప్రేమించుకుని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత మార్చి 22 వ తేదీన ఉదయపూర్ లో వివాహం చేసుకున్నారు. వీరి వివాహం కూడా అతి కొద్ద మంది సన్నిహితుల మధ్య జరిగింది. ఇక వీరి పెళ్లికి సంబంధించిన ఫోటోలు గాని వీడియోలు కానీ ఏవి బయటకు రాలేదు. వాటన్నింటిని తాప్సీనే బయటికి రాకుండా ఉంచినట్లు చెప్పుకొచ్చింది. మరి ఇన్ని రోజుల పాటు పెళ్లి విషయాన్ని తాప్సి బయటికి చెప్పలేదు. ఇప్పుడు ఆమె పెళ్లి చేసుకున్నట్లు చెప్పింది. మరి ఇకనైనా ఆమె పెళ్లికి సంబంధించిన ఫోటోలను వీడియోలను బయటకు విడుదల చేస్తుందేమో చూడాలి. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో అనేక సినిమాలు ఉన్నాయి. కొన్ని రోజుల క్రితమే ఈమె షారుక్ ఖాన్ హీరోగా సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన ఢంకి అనే సినిమాలో నటించి మంచి విజయాన్ని అందుకుంది.




## గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది

### స్టన్నింగ్‌గా గోపీచంద్ విశ్వం ఫస్ట్ స్ట్రైక్

టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ శ్రీను వైట్ల దర్శకత్వంలో నటిస్తున్న సినిమా గోపీచంద్ 32. ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దొండెపూరి పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశ్వం టైటిల్‌ను ఫైనల్ చేశారు. ముందుగా చెప్పినట్టుగానే ఫస్ట్ స్ట్రైక్‌ను లాంఛ్ చేశారు. తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ గూస్‌బంప్స్ తెప్పించే టైటిల్ ట్రాక్‌తో సాగే ఫస్ట్ స్ట్రైక్ గోపీచంద్‌ను నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ హిందీలో డైలాగ్ చెబుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు మ్యాచో స్టార్. ఈ సారి యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు శ్రీనువైట్ల. ప్రొడక్షన్ కార్యక్రమాల పూర్తయిన తర్వాత మరిన్ని అప్‌డేట్స్ షేర్ చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. గోపీచంద్ ఈ సారి ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనింగ్ రోల్‌తో రాబోతున్నట్టు ఫస్ట్ స్ట్రైక్‌తో అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా కావడంతో మంచి విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు మూవీ లవర్స్.

# వైసీపీ పాలనలో అంతా విధ్వంసం

-మొదటి పేజి తరువాయి

ఒక చాన్స్ అంటే నమ్మి అందరూ ఓటేశారు... మీలో బాధ, ఆవేదన చూశాను... మీలో అభద్రతా భావం కనిపిస్తోంది.... ఇవాళ, నేను పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చింది మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు... సిద్ధం సిద్ధం అంటున్న వాళ్లకు మర్చిపోలేని యుద్ధం ఇద్దామని మిత్రుడు పవన్ కల్యాణ్ చెప్పారు... దానికి మీరు సిద్ధమా? అని అడిగారు.

జగన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు.

186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ముఖ్యమంత్రి ఓ తమాషా ఆట ఆడుతున్నాడు... పవన్ కల్యాణ్ ఎప్పుడైనా మాట్లాడితే ఆయనపై ఆ కులం వాళ్లతో మాటల దాడి చేయిస్తాడు... నేను మాట్లాడితే నా కులం వాళ్లను ఎగదోసి బూతులు తిట్టించాడు... అందుకే చెబుతున్నా... మీరు కొట్టే దెబ్బ జగన్ కు అదిరిపోవాలి... మళ్లీ ఇంట్లోంచి బయటికి రాకుండా చితక్కొట్టండి... అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఆ ముగ్గురు నాయకుల సాక్షిగా చెబుతున్నా

బాలయోగి గారు నాకు చిరకాల మిత్రుడు. కోనసీమకు వన్నె తెచ్చిన వ్యక్తి బాలయోగి. ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ స్థాయిలో దేశంలోనే స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి బాలయోగి. బాలయోగి చనిపోయినా ఆయన మీ హృదయాల్లో శాశ్వతంగా ఉంటారు. బాలయోగిని స్పీకర్ గా చేసిన ఘనత టీడీపీది. ఇవాళ మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి. మొన్ననే బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి జరుపుకున్నాం. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి జరుపుకోబోతున్నాం. ఈ ముగ్గురి నాయకుల సాక్షిగా ఇక్కడ హామీ ఇస్తున్నాం... బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే బాధ్యత మేం స్వీకరిస్తున్నాం. బీసీలకు ఒక డిక్లరేషన్ ప్రకటించాం. ఈ డిక్లరేషన్ తో బీసీల తలరాత మారుతుంది. 50 ఏళ్లకే బీసీలకు పెన్షన్ ఇస్తాం. సబ్ ప్లాన్ ద్వారా ఏడాదికి రూ.30 వేలు... ఐదేళ్లలో రూ.1.50 లక్షలతో బీసీలను



ఆర్థికంగా ముందుకు తీసుకువస్తాం. ఇదే కాదు... స్థానిక సంస్థల్లో మళ్లీ 34 శాతం బీసీ రిజర్వేషన్లు తీసుకువస్తాం. చట్టసభల్లోనూ బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం, న్యాయం జరిపిస్తాం, తీర్మానం చేస్తాం. చట్టబద్ధంగా కులగణన చేస్తాం. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం. ఆదరణ కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడతాం. చంద్రన్న బీమా రూ.10 లక్షలు చేసే బాధ్యత తీసుకుంటాం.

### చెక్ పెట్టేందుకు ఇదే సమయం

రాష్ట్రంలో ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించుకోండి. ఇదొక కీలక సమయం. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు, కష్టాలకు చెక్ పెట్టే సమయం ఇది. ఐదు సంవత్సరాల పాలనలో మీ జీవితాల్లో మార్పు వచ్చిందా, ఏ ఒక్కరికైనా, ఏ వర్గానికైనా, ఏ కుటుంబానికైనా న్యాయం జరిగిందా? 2014-19 మధ్య రూ.200 ఉన్న విద్యుత్ చార్జీ ఇవాళ రెండు వేలు అయింది. రూ.200గా ఉన్న విద్యుత్ చార్జీని రెండు వేలకు పెంచి, 99 శాతం హామీలు నెరవేర్చానని గొప్పలు చెప్పే ప్రభుత్వం మీకు కావాలా? ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయా లేదా? కడుపు నిండా తినే పరిస్థితిలో ఉన్నారా? ఆర్టీసీ చార్జీలు కూడా పెరిగాయా లేదా? పన్నులు పెంచేశారు... చెత్తమీద కూడా ఈ చెత్త ముఖ్యమంత్రి పన్నేశాడు. రాష్ట్రంలో విధ్వంస పాలన నెలకొంది.

### చిచ్చు పెట్టి చలికాచుకుంటున్నాడు

కోనసీమ... అందాలసీమ. సినిమాల్లో అందమైన లొకేషన్లు చూపించాలంటే... మా పవన్ కల్యాణ్ తో సహా అందరూ చూపించేది మొదట కోనసీమనే. ఇప్పుడు ఈ ప్రాంతం అంబేద్కర్ కోనసీమ అయింది. ఇక్కడ ఎవరైనా చెడ్డవ్యక్తులు ఉన్నారా? ఎవరైనా మంచి నీళ్లు ఇవ్వమంటే కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి మనస్తత్వం కోనసీమ వాసుల సొంతం. ఎప్పుడో ధవళేశ్వరం బ్యారేజి కట్టిన కాటన్ ను ఇప్పటికీ ఆరాధిస్తుంటారు. అలాంటి కోనసీమలో కశ్మీర్ మాదిరిగా ఇంటర్నెట్ నిలిపివేసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిన దుర్మార్గుడు ఈ జగన్ మోహన్ రెడ్డి. ఒకప్పుడు పౌరుషంగా కూడా మాట్లాడడం తెలియని ఈ గోదావరి ప్రజల మధ్య జగన్ చిచ్చుపెట్టి చలి కాచుకుంటున్నాడు.

### మొదటి సంతకం దానిపైనే!

యువతకు ఉద్యోగాలు వచ్చాయా, డీఎస్సీ జరిపారా, జాబ్ క్యాలెండర్ ఇచ్చారా? మళ్లీ మీకు ఉద్యోగాలు రావాలంటే మా కూటమి రావాలి. అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే ఉంటుంది... అదీ మా కమిట్ మెంట్. మీ అందరికీ ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. ఇక్కడే గోదావరి ఉంది... అయినా మీకు ఇసుక దొరుకుతోందా? టీడీపీ హయాంలో రూ.1000గా ఉన్న ఇసుక ట్రాక్టర్ ఇప్పుడు రూ.5 వేలు... ఎవరికి పోతోంది ఈ డబ్బు? 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టి ఒక వ్యక్తి పొట్ట నింపుకుంటున్నాడు. ఎక్కడ చూసినా ఇసుక దందా, ఇసుక మాఫియా కనిపిస్తోంది. ఇక్కడ మందుబాబులు కూడా ఉన్నారు. టీడీపీ హయాంలో క్వార్టర్ బాటిల్ రూ.60... ఇప్పుడు క్వార్టర్ బ్యాటిల్ రూ.200... రూ.160 తేడా ఉంది... ఈ డబ్బంతా ఎవరి జేబులోకి వెళుతోంది.

### పవన్ కల్యాణ్ ను అభినందిస్తున్నా

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. 2014లో ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్డీయేకు సహకరించారు. అందుకే ఆనాడు గోదావరి జిల్లాల్లో వన్ సైడెడ్ ఎలక్షన్లు జరిగాయి. ఇప్పుడు ఇద్దరం కలిశాం... నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కూడా మాతో కలిసింది... ఇక తిరుగుందా? మాకు ఎదురుగా నిలబడే దమ్ము జగన్ కు ఉందా? రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి అయినా బాగున్నాడా? ఇక్కడ పోలీసులు కూడా ఉన్నారు.... వారిని కూడా అడుగుతున్నా. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగం అంటే భద్రత ఉండేది... ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం అంటే గ్యారెంటీ లేని పరిస్థితి. ఇవాళ తీవ్రమైన ఒత్తిళ్లతో, ఆర్థిక ఇబ్బందులతో శంకర్రావు అనే కానిస్టేబుల్ విశాఖలతో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులను అడుగుతున్నా... మీకు ఇవ్వాల్సిన నిధులు ఇచ్చాడా...? టీఏ, డీఏ, పీఎఫ్ అన్నీ పెండింగ్ పెట్టాడు. దాంతో కానిస్టేబుల్ శంకర్రావు దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇవాళ పి.గన్నవరం వంటి ప్రాంతాల్లోనూ గంజాయి దొరికే పరిస్థితులు ఉన్నాయి.

### కాపుల్లో కూడా పేదరికం ఉంది

ఇక్కడ కాపుల్లో కూడా పేదరికం ఉంది. వారి కోసం ఏడాదికి రూ.1000 కోట్లు ఖర్చు చేసిన పార్టీ టీడీపీ. ఈ ముఖ్యమంత్రి రూ.2 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు పెడతానని చెప్పాడు... మాట నిలబెట్టుకున్నాడా?

## మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్

-మొదటి పేజి తరువాయి

ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను నమ్మించి నిండా ముంచారని దుయ్యబట్టారు. మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 2 లక్షల ఉద్యోగాలను ఇచ్చామని చెప్పుకోవడం తప్ప... గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికే వివిధ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని... ఇది జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

## వాలంటీర్లపై తప్పుడు రాతలు రాశారు



-మొదటి పేజి తరువాయి

రామోజీ బండారం బయటపడుతుంది. రామోజీ రావు అక్రమ సొమ్ముతో అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారు. రామోజీ అక్రమాలన్నీ సుప్రీం కోర్టు తీర్పుతో వెలుగులోకి వస్తాయి. 2024 ఎన్నికలను కూడా శాసించాలని రామోజీ ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబును గద్దెనెక్కించేందుకు రామోజీ దిగజారిపోయారు. వాళ్లు సృష్టించిన అబద్ధాలనే బ్యానర్ కథనంగా ఇస్తున్నారు. అంతేకానీ, మార్గదర్శి గురించి చిన్న వార్త అయినా ఈనాడులో రాశారా?. అందరికీ నీతులు చెప్పే రామోజీ తాను పాటించలేదు. రామోజీ ఏనాడైనా నిష్పక్షపాతంగా వార్తలు రాశారా? అని ప్రశ్నించారు. వాలంటీర్లపై తప్పుడు రాతలు రాశారు. వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వకుండా చంద్రబాబు తన మనిషి నిమ్మగడ్డ ద్వారా కేసులు వేయించారు. ఒక్కప్పుడు వాలంటీర్లపై ఎన్నో ఆరోపణలు చేసిన చంద్రబాబు. ఇప్పుడు వారిని కొనసాగిస్తామంటున్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. చంద్రబాబు రోజుకో మాట మారుస్తారు. 2014లో చేసిన మోసాన్నే చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు. నాలుగు ఓట్ల కోసం చంద్రబాబు అబద్ధపు హామీలు ఇస్తున్నారు. వాలంటీర్లపై చంద్రబాబు, దత్తపుత్రుడు విషయం కక్కారు. ఇప్పుడు వాలంటీర్లపై ప్రేమ చూపిస్తున్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్ల స్థానంలో జన్మభూమి కమిటీలు వస్తాయి. వాలంటీర్ల స్థానంలో జన్మభూమి కమిటీల సభ్యులు ఉంటారు. జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు అందుతాయి. చంద్రబాబు నైజం ప్రజలకు అర్థమైంది. గొడవలు వాళ్లు సృష్టించి మాపై నిందలు వేస్తున్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే వైఎస్సార్‌సీపీ ఏకపక్ష విజయం సాధిస్తుంది. శవ రాజకీయాలు చేసేది చంద్రబాబే. ఆయన మాటలను ప్రజలు గమనిస్తున్నారు. వృద్ధులు చనిపోతే వైఎస్సార్‌సీపీకి అంటగట్టాలని చూస్తున్నారు. ఎన్నికల్లో గెలవలేమని తెలిసే టీడీపీ గొడవలు సృష్టిస్తోంది' అంటూ కామెంట్స్ చేశారు.

## మీరు నా బద్ద శత్రువుతో వెళ్తూ.. నన్ను కూడా రమ్మంటే ఎలా?



జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కాపు నేత, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం మరోసారి విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్ తెరచాటు రాజకీయం చేస్తూ, సినిమాల్లోని క్యారెక్టర్ ఆర్టిస్టులతో తనను తిట్టిస్తున్నారని మండిపడ్డారు. పవన్ కు దమ్ముంటే ప్రెస్ మీట్ పెట్టి తన గురించి నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. తాడేపల్లిగూడెంలో ఈరోజు కాపు ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ముద్రగడ ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ కు సపోర్టు చేయాలని కొందరు అంటున్నారని... అసలు పవన్ కు తాను ఎందుకు సపోర్ట్ చేయాలని ముద్రగడ ప్రశ్నించారు. ముద్రగడను మీరు ఎందుకు అవమానించారని చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోయారని అన్నారు. తనకు బద్ద శత్రువైన చంద్రబాబుతో మీరు వెళ్తూ... తనను కూడా రమ్మంటే ఎలాగని ప్రశ్నించారు. చంద్రబాబు గ్రాఫ్ పూర్తిగా పడిపోయిన సమయంలో... పవన్ జైలుకు వెళ్లి మద్దతు తెలపడంతో చంద్రబాబు గ్రాఫ్ మళ్లీ పెరిగిందని చెప్పారు. ఈ క్రమంలోనే 80 సీట్లు తీసుకోవాలని, పవర్ షేరింగ్ అడగాలని తాను సూచించానని తెలిపారు. కాపు యువత జీవితాలతో ఆడుకోవద్దని పవన్ కు ముద్రగడ సూచించారు. ప్రజాసేవ అనే మాట కూడా పవన్ నోటి నుంచి రాదని చెప్పారు. ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను ఆదుకున్న జగన్ లాంటి ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరని కొనియాడారు. జగన్ మరోసారి సీఎం కావడం ఖాయమని చెప్పారు.

# మళ్లీ జగన్ గెలిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

-మొదటి పేజి తరువాయి

చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న వాటిని పక్కన పెట్టి పనిచేయాలని పిలుపునిచ్చారు. "మనపై వచ్చే వ్యతిరేక వార్తలు, ప్రచారాలును తిప్పికొట్టాలి. ఈ రోజున మీడియా కన్నా.. సోషల్ మీడియా పవర్ ఫుల్‌గా ఉంది. సోషల్ మీడియా ద్వారా మన ప్రచారం పెంచండి. రాష్ట్రంలో పేదరికం ఐదేళ్లలో గణనీయంగా తగ్గింది. వ్యవసాయం కూడా అభివృద్ధి బాటలో ఉంది. అన్ని వ్యవస్థల్లో సమూల మార్పులు చేసి ఇతర రాష్ట్రాలును వెనక్కి నెట్టి ముందు వరసలోకి వచ్చాం. చంద్రబాబు హయాంలో కూటమి దోపిడీ, దౌర్జన్యాల కూటమి. చంద్రబాబుకి చెప్పుకోవడానికి ఏమిలేక బురద జల్లుతున్నారు. ఆయనలాగా జగన్ పేజీలు పేజీలు మేనిఫెస్టో హామీలు ఇవ్వలేరు. ఇచ్చిన మాటను, హామీని నెలబెట్టుకొని ఓటు అడుగుతున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్" అని మంత్రి బొత్స అన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారికి ఇవ్వాల్సిన గౌరవాన్ని, పదవులను వచ్చే ఐదేళ్లలో ఇస్తామని బొత్స హామీ ఇచ్చారు. మీరంతా కష్టపడితేనే అధికారంలోకి వస్తామని చెప్పారు. మన మీద వచ్చే వ్యతిరేక వార్తలను, ప్రచారాలను తిప్పికొట్టాలని... సోషల్ మీడియా ద్వారా మన ప్రచారాన్ని పెంచాలని అన్నారు. ఈరోజున మీడియా కంటే సోషల్ మీడియానే పవర్ ఫుల్ గా ఉందని చెప్పారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో పేదరికం గణనీయంగా తగ్గిందని బొత్స తెలిపారు.



వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి బాటలో ఉందని చెప్పారు. చెప్పుకోవడానికి ఏమీ లేకే ప్రభుత్వంపై చంద్రబాబు బురద చల్లుతున్నారని విమర్శించారు. చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని చెప్పారు. మన పార్టీలో ఉన్న అసమ్మతి నేతలను పట్టించుకోవద్దని... అలాంటి నాయకులు వెళ్లిపోయినా మనకు వచ్చే నష్టం ఏమీ లేదని అన్నారు. జగన్ నాయకులను నమ్ముకోలేదని... ప్రజలను నమ్ముకున్నారని చెప్పారు. ఇదే సమయంలో పురందేశ్వరిపై బొత్స విమర్శలు గుప్పించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై పురందేశ్వరి ఈసీకి లేఖలు రాస్తున్నారని... హెరిటేజ్ సంస్థ మేనేజర్లను పెట్టి ఎన్నికలు నిర్వహించాలా? అని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా... జనాల్లో జగన్ కు ఉన్న అభిమానాన్ని చెరపలేరని అన్నారు. జగన్ మళ్లీ సీఎం అవుతారనేది 100 శాతం నిజమని చెప్పారు.

'చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన హయాంలో ఏ రోజుయిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. మాయ మాటలు చెప్పే చంద్రబాబును ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు. మన పార్టీలో అసమ్మతితో ఉన్న నాయకులను పట్టించుకోకండి. వారు వెళ్లిపోయిన పార్టీకి వచ్చిన నష్టం ఏమి లేదు. జగన్ నాయకులను నమ్ముకోలేదు.. ప్రజలను నమ్ముకున్నాడు. ప్రజల్లో ఆయనకి ఉన్న అభిమానం ఎవరు చేరపలేనిది. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవుతారనేది 100 శాతం నిజం" అని మంత్రి బొత్స పేర్కొన్నారు. పురందేశ్వరి ఐఏఎస్, ఐపీఎస్‌లు మీద లెటర్స్ రాస్తున్నారు. హెరిటేజ్ సంస్థ మేనేజర్లును పెట్టి ఎలక్షన్ చేయాలా?. మంచి, చెడు ఏది ఆలోచించకుండా బురద జల్లుతున్నారు. ఇవ్వేమి పట్టించుకోకుండా ఎలక్షన్లలోకి వెళ్లి కష్టపడండి" అని నాయకులు, కార్యకర్తలకు మంత్రి బొత్స సూచించారు.

# కూటమిలో కనిపించని ఉమ్మడి అజెండా...

**విజయవాడ :** జట్టుకట్టడం వరకు విజయం సాధించిన ఎన్డీయే కూటమి ఏపీలో వ్యూహాత్మకంగా ముందుకు సాగడంలో విఫలమౌతోంది. ప్రభుత్వ వ్యతిరేకతే తమను గట్టెక్కిస్తుందని నమ్ముకుంటున్నారు తప్ప సమకాలీన రాజకీయ వాతావరణాన్ని ఒంటబట్టించుకోవట్లేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో గాఢమైన వ్యతిరేకత ఉంది అంటూనే, ఇంకా ఆ ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచే విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు. విలువైన సమయం, వివిధ వనరులు ఇంకా దానికోసమే వెచ్చిస్తున్నారు తప్ప తాము అధికారంలోకి వస్తే తెచ్చే మార్పేమిటో జనానికి వివరించడం లేదు. ఆ దిశలో ఉమ్మడి నినాదం లేదు. నిర్దిష్ట ఎజెండాయే లేదు. కూటమి రావాలని జనం బలంగా కోరుకునే ఒక ప్రాతిపదికను సృష్టించి, బలోపేతం చేసే ఏ ప్రయత్నమూ పకడ్బందీగా జరగటం లేదు. ప్రజల్లో కొత్త నమ్మకాన్నీ, విశ్వాసాన్నీ కలిగించే ఎజెండాను సెట్ చేయకపోవడం, దాన్నొక చర్చనీయాంశం చేయలేకపోవడం కూటమి వైపు నుంచి పెద్ద లోపంగా కనిపిస్తోంది.తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడి ఇబ్బందులు లేకుండానే సీట్ల సర్దుబాట్లు చేసుకోగలిగినా ఇప్పటి వరకు కనీస ఉమ్మడి కార్యక్రమ రూపకల్పనల్లో అది ప్రకటిస్తూ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించుకోవడంలో విఫలమయ్యాయి. బలమైన కారణం లేకుండానే జాప్యం జరుగుతోంది. 'పీపుల్స్ మేనిఫెస్టో' రూపొందిస్తామంటూ ఎన్డీయేతరపున ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఫలానా 'వాట్సప్' నెంబర్‌కు సలహాలు, సూచనలు పంపించండని ప్రకటన చేశారు. పైగా దేశంలో ఇలా చేయడం ఇదే మొదటిసారని ఓ అబద్ధం కూడా ఆలవోకగా ఆడేశారు. పోలింగ్‌కు 30 రోజులు కూడా లేని తరుణంలో ఉమ్మడి ప్రచారాంశం, నిర్దిష్ట ఎజెండా, మేనిఫెస్టో లేకపోవడంతో క్షేత్ర స్థాయిలో కూటమి ప్రచారం ఇప్పుడు దశ'దిశ లేకుండా సాగుతోంది. జనబాహుళ్యంలోకి బలంగా దూసుకుపోయే పాజిటివ్ ప్రచారం ఊపందుకోవడం లేదు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయ లోపాన్ని ఇది ప్రతిబింబిస్తోంది.దశాబ్దకాలంగా రాజకీయాల్లో వస్తున్న మార్పులను గమనించినా, ఇటీవలి ఎన్నికల ఫలితాలను విశ్లేషించినా ఒక పరిణామం నిర్ణయాత్మకంగా కనిపిస్తోంది. కొనసాగుతున్న ప్రభుత్వాలను గుడ్డిగా విమర్శిస్తూ, పదే పదే ఆరోపణలు చేస్తూ నెగెటివ్ ప్రచారంపైనే విపక్షాలు ఆధారపడితే ఫలితాలు సున్నా. ఒకవైపు అది సాగిస్తూనే, ఇంకోవైపు అంతకన్నా బలంగా.... తాము అధికారంలోకి వస్తే ఏ విధంగా మేలు చేయగలుగుతాం, మెరుగైన పాలన అందించగలుగుతామని చేసే పాజిటివ్ ప్రచారమే రాజకీయంగా ఫలితాలు తెచ్చిపెడుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ 2018లో బొక్కబోర్లా పడి 2023లో గొప్ప విజయం సాధించడం వెనుక పనిచేసిన సూత్రం ఇదే! కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన గెలుపు వెనుక మర్మం కూడా ఇదే. విపక్షాల సంగతి అలా ఉంచితే, పాలకపక్షాలు కూడా ప్రజల్లో నమ్మకం సడలనీకుండా పాజిటివ్ ప్రచారం ప్రభావవంతంగా చేసుకున్న చోట ఫలితాలు వారికి అనుకూలంగానే వచ్చాయనడానికి గుజరాత్ మంచి ఉదాహరణ. ఆ ఎన్నికల్లో పాజిటివ్ ప్రచారం లేక కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది. గుజరాత్‌కు ముందర, తర్వాత జరిగిన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక అసెంబ్లీల ఎన్నికల్లో కలిసొచ్చిన విధానాలను తెలంగాణలో కొంతమేర అనుసరించిన కాంగ్రెస్ మిగతా మూడు హిందీ రాష్ట్రాల్లో అనుసరించలేకపోయింది. అందుకు అనుగుణంగానే భారీగా నష్టపోయింది. పాలకపక్షం పాజిటివ్ ప్రచారం ముందు, తాము అధికారంలోకి వస్తే చేయగల మంచేమిటో వివరించలేక, కేవలం విమర్శలకు నెగెటివ్ ప్రచారాలకు పరిమితమైనందుననే ఇటీవల జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బొక్కబోర్లా పడటం నిలువెత్తు నిదర్శనం.క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసినప్పుడు కూటమి పక్షాలు ఎంత వ్యూహలోపంతో ఉన్నాయో ఇట్టే బోధపడుతోంది. టీడీపీ రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్‌అంశాలు ఇప్పుడు మరుగున పడ్డాయి. జనసేనాని పవన్ కల్యాణ్ వారాహి యాత్ర సందర్భంగా ఇచ్చిన నిర్దిష్ట హామీలపై గానీ, వికసిత భారత్, వికసిత ఏపీ అంటూ చిలకలూరిపేట సభలో ప్రధాని మోదీ ద్వారా బీజేపీ పలికించిన ప్రగతి మాటలపై గానీ ప్రజలకు పూర్తి అవగాహన లేదు, అందుకే వాటికి రీకాల్ వాల్యూ కూడా లేదు. వాటిని సమీకృతపరచి ఒక కనీస ఉమ్మడి కార్యక్రమమో, ఉమ్మడి మేనిఫెస్టోనో ప్రకటించాలన్న సోయి కూటమి అగ్రనేతలకు లేకుండా పోయిందన్నది ఇంటా-బయటా వినిపిస్తున్న విమర్శ. 'ఎన్నికల్లో పాజిటివ్ అజెండాతో వెళ్తేనే ఫలితాలు వస్తాయని పలుమార్లు రుజువైంది. కేవలం అధికార పార్టీని తిట్టడం వల్ల ఉపయోగం లేదు. నోటి దురదను తీర్చుకోవడం తప్ప రాజకీయంగా మేలుండదు. ఉమ్మడిగా ఏదైనా పాజిటివ్ ప్రచారాంశాన్ని మాకివ్వండి, బలంగా జనక్షేత్రంలోకి తీసుకుపోతాం' అని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల శ్రేణులు తమ అధినాయకత్వాన్ని కోరుతున్నాయి. ఓటింగ్‌కు ముందు, జనం మెదళ్లలో నాటుకునేలా వాటిని అట్టడుగు స్థాయి వరకు తీసుకువెళ్లాలంటే ఎలాగూ సమయం పడుతుంది, కనుక ఇంకా జాగు చేయొద్దన్నది వారి కోరిక. తెలుగు సంవత్సరాది, ఉగాది అందుకు ఒక మంచి సమయం'సందర్భం అని కూడా పార్టీ శ్రేణులు సూచిస్తున్నాయి.కూటమి పక్షాలైన టీడీపీ-జనసేన-బీజేపీలు నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను, ఆయన ప్రభుత్వాన్ని, వైసీపీని ఆడిపోసుకోవడానికి, తిట్టడానికే సమయాన్ని వెచ్చించాయి. జనం దృష్టిలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించడంలో అవి పూర్తిగా విఫలమయ్యాయి. ఇంత కాలం జనం వీరి మాట విన్నారు. సరే, కనీసం ఎన్నికల వేళనైనా వారి తీరును మార్చుకోకుంటే, అధికారంలోకి వస్తే జనానికి ఏం చేస్తారో నిర్దిష్టంగా-విస్పష్టంగా చెప్పకుంటే... రాజకీయంగా కూటమి తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుందనేది సుస్పష్టం. బలమైన ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, అదే తమపని తేలిక చేస్తుందని భ్రమో, నమ్మకమో.... అందులోనే మునిగి తేలుతున్న కూటమి పార్టీలు ఒక వాస్తవాన్ని విస్మరిస్తున్నాయి. నిర్దిష్ట ఎజెండా, ప్రత్యామ్నాయ సామాజిక ఆర్థికాంశం, నమ్మదగ్గ మేనిఫెస్టో లేకుండా...... పాలకపక్షం ప్రచార ఉచ్చులో పడితేనో, మీడియా ఎజెండాలో చిక్కుకుంటేనో కూటమిని ప్రజలు ఆదరించరు. ఇప్పుడున్న సర్కారుతోనే సరిపెట్టుకుంటారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.